# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 4, డిసెంబర్ 2024 | 16 పేజీలు


## కాంగ్రెస్ ఏడాది పాలనలో అద్భుత విజయాలు సాధించాం



16లో.. ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

# వ్యాపార కేంద్రాలుగా ప్రైవేట్ స్కూల్స్

2 లో..



**కరీంనగర్,ప్రభాత వార్త:**
అక్కడ విద్య వ్యాపారం అయింది... యథేశ్చగా కేజీల పేర్లు చెప్తూ లక్షల్లో ఫీజుల వసూలు చేస్తున్నారు.. కానీ అటువైపు చూసినవారు ఉండరు.. చర్యలు అంతకన్నా ఉండవు... కరీంనగర్ జిల్లాలో ప్రైవేట్ స్కూల్స్ దోపిడీ అంతాఇంతా కాదు... ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు స్కూల్ ఫీజులు నిర్ణయించుకొని మరి యథేశ్చగా విద్యతో వ్యాపారం చేస్తున్నారు...కానీ జిల్లా యంత్రాంగం మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఫీజుల అడ్డగోలుగా వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు...

### ప్రైవేట్ స్కూల్స్ మాయాజాలం
### ఫీజుల కట్టడిపై నియంత్రణ ఎక్కడ...?

**ప్రైవేట్ స్కూల్స్ పై చర్యలు ఉండవు:**
జిల్లాలో పరిస్థితులు ఎలా ఉన్నాయంటే ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు అడుగులకు మడుగులు ఒత్తుతూ జిల్లా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటం పలు విమర్శలకు తావిస్తుంది... కానీ ఇవన్నీ మాకెందుకు మాకు వచ్చేవి వస్తే చాలు అనే ఆలోచనలో అధికారులు వ్యవహరిస్తున్నట్లు స్పష్టం అవుతోంది... ఎన్ని ఫిర్యాదులు వచ్చిన వాటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఇంతవరకు చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదు.. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఎంత చెప్తే విద్యార్థుల తల్లిదండ్రులు అంతా ఫీజులు కట్టాల్సిందే..

# నేడు జిల్లాలో సీఎం పర్యటన



2 లో..

### రెండు వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
### పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టార్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలి : రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

**పెద్దపల్లి జిల్లా క్రైం, ప్రభాతవార్త :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నేడు సిఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు రెండువేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు చేపడుతున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. గ్రూప్ 4తోపాటు వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత, పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి పర్యటన ఉన్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి రంగంపల్లిలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి సిపి భద్రతా పరమైన సూచనలు చేశారు.




## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

ప్రజా సంక్షేమ దేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ చౌక్ నుండి గాంధీ చౌక్ వరకు ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి ఒక సంవత్సర కాలం పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఈరోజు సిరిసిల్ల పట్టణంలో ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీని మరియు పారిశుధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య మరియు కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజా సంక్షేమం , అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలని అంతిమంగా ప్రజల సంతోషమే ముఖ్యమని తెలియజేస్తూ సంవత్సర కాలం పాటు ప్రజాపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిరిసిల్ల ప్రజలందరి తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల కోసం ఉచిత ఆరోగ్య మరియు కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్మికులందరూ ఈ వైద్య శిబిరానికి ఉపయోగించుకోవాలి ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డీ లావణ్య , కౌన్సిలర్ సభ్యులు పత్తిపాక పద్మ , మున్సిపల్ అధికారులు , సిబ్బంది, మెప్మా అధికారులు , సిబ్బంది మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు



## మందు బాబులకు అడ్డా రామన్నపేట ప్రభుత్వ పాఠశాల

**చందుర్తి,డిసెంబర్03: ప్రభాతవార్త:**

చందుర్తి మండలం రామన్నపేట ప్రాథమికోన్నత పాఠశాల మందు బాబులకు అడ్డాగా మారింది. మండలంలోని పలు పాఠశాలకు ప్రహరీలు లేకపోవడంతో రాత్రి అయిందంటే చాలు మందు బాబులు వాలిపోతున్నారు. విచ్చలవిడిగా మద్యం తాగి ఖాళీ సీసాలు, మిగిలిన తిను బండారాలను అక్కడే వదిలేసి వెళుతున్నారు. రోజు ఉదయం పాఠశాలకు చేరుకునే ఉపాధ్యాయులు విద్యార్థులు పాఠశాల ఆవరణలో పడి ఉండే మద్యం సీసాలు,తిని పడేసిన తినుబండార ప్యాకెట్లను చూసి అవాక్కవుతున్నారు. పాఠశాలలకు ప్రహరి కట్టి గేటు పెట్టించాలని, రాత్రి వేళలో ప్రభుత్వ పాఠశాలల్లో మద్యం తాగే వారిపట్ల పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.



## ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ లో పథకాలు

### - విద్యార్థులను అభినందించిన ఎంఈఓ.

**ఓదెల ప్రభాతవార్త.**

68వ జాతీయ ఎస్‌జీఎఫ్ క్రీడల్లో భాగంగా హన్మకొండ లో నిర్వహిస్తున్న బాక్సింగ్ పోటీల్లో ఓదెల మండలం కనగర్తి విద్యార్థులు 3 విభాగాల్లో పథకాలు సాధించినట్లు ఓదెల ఎఫ్ఎసి ఎంఈఓ ఎర్ర రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు కనగర్తి గ్రామంలో దాసరి పద్మ హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెంది నదొడ్డి కీర్తన అండర్ 17 గర్ల్స్ 5254 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్ , వేల్పుల అక్షిత అండర్17 గర్ల్స్ 6670 కిలోల విభాగంలో బ్రాంజ్ మెడల్ ,వేల్పుల అక్షయ ఓదెల మండల కేంద్రంలోని టీఎస్ఎంఎస్ చెందిన విద్యార్థి అండర్ 17 గర్ల్స్ 6366 కిలోల విభాగంలో లో బ్రాంజ్ మెడల్ సాధించి పెద్దపల్లి జిల్లా కు రాష్ట్ర స్థాయి లో 3 పథకాలు సాధించినట్టు తెలిపారు బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థులు అక్షయ అక్షిత ఇద్దరు అక్కా చెల్లెళ్ళు కావడం విశేషం ఒకే ఇంట్లో ఇద్దరు అమ్మాయిలు రాష్ట్ర స్థాయి లో పథకాలు సాధించడం తో కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు పథకాలు సాధించిన విద్యార్థులకు టీచర్ ఎ్ర రమేష్ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు మారు మూల గ్రామాల్లో హై ప్రయారిటీ ఆటలో పథకాలు సాధించడం ఊరికే గర్వకారణం అని తెలిపారు.



## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### -ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, రాష్ట్రంలో వీధి వ్యాపారుల పై మున్సిపల్ విధిస్తున్న పన్ను ఎత్తివేయాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారుపట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో మంగళవారం టిపిసిసి కన్వీనర్ శ్రీనివాస్ తో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూప్రజా పాలన విజయోత్సవాలలో అర్బన్ డే అంటేనే పట్టణ ప్రాంతాలు మున్సిపాలిటీలు ఎంతో అభివృద్ధి జరిగాయి.అర్బన్ డే పురస్కరించుకుని జగిత్యాల పట్టణానికి ఉన్న ప్రత్యేకత ఉన్నది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే పట్టణ మున్సిపాలిటీ హౌస్ ట్యాక్స్ కమర్షియల్ ట్యాక్స్ మున్సిపల్ పన్ను విధానం అమలు చేయడం జరుగుతుందో దినసరి ఉపాధి పొందేటువంటి వీధి వ్యాపారులుఉదాహరణకు తోపుడు బండ్లు కూరగాయల వ్యాపారులు చేపల మార్కెట్ పానిపూరి బండ్లు పూల వ్యాపారస్తులు బజ్జి బండి కొబ్బరిబోండా టీ స్టాల్స్ పాన్ షాప్స్ అంగడి బట్టల వర్తక వ్యాపారస్తులు ఇలా జగిత్యాల పట్టణంలో అత్యంత నిరుపేదలు అయిన వ్యాపారస్తులు మున్సిపల్ నిర్వహణలో ఉన్నటువంటివి పట్టణాలలో వేల సంఖ్యలో గమనిస్తున్నాం అన్నారుజగిత్యాల లో ఒక 3,000 మంది తై బజార్ అంగడి చిట్టి అవరేజ్ సంవత్సరానికి లక్ష రూపాయలు రోడ్ పై దినసరి ఉపాధి పొందేటువంటి నిరుపేద వర్గాలు వారికి తెలియకుండానే సంవత్సరానికి లక్ష రూపాయలు భారం పడుతుంది అన్నారు రాష్ట్రంలో ప్రతి మున్సిపాలిటీ ఈ పన్ను వసూల్ చేస్తుందికేవలం జగిత్యాల ఒక మున్సిపాలిటీలోనే అంగడి చిట్టి పన్ను వసూలు లేదు1996 ఉప ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి అయినప్పటికీ జగిత్యాల ప్రాంతం అంత అండగా నిలబడి ఉప ఎన్నికలలో అత్యంత మెజార్టీతో గెలవడానికి తోడ్పడ్డారు అన్నారు 1996లో నాకున్న ఆలోచన పరిజ్ఞానంతో ఆలోచించి జగిత్యాల ప్రజలకు ఏదైనా చేయాలని మున్సిపల్ చట్టంలో వీధి వ్యాపారులు మున్సిపల్ మార్కెట్లలో తై బజార్ అంగడి చిట్టి పన్ను వసూలు చేయడానికి అవకాశం ఉన్నదో మున్సిపల్ డిస్క్రిషన్ కింద తీసి మున్సిపల్ నుండి తీర్మానం చేసి ఏకగ్రీవం చేసి తై బజార్ అంగడి చిట్టి పన్ను రద్దు చేయడం జరిగిందిప్రతి ఒక్కరు ఆదాయం సమకూరుస్తుంది ఆలోచించారు తప్ప నిరుపేద వర్గాలకు ఏ మేరకు తోడ్పడుతా అని ఆలోచన చేయాలి ఒక వెయ్యి మందిని ఉదాహరణ తీసుకున్న సంవత్సరానికి లక్ష రూపాయలు తీసుకున్నట్టఅయితే రెండు మూడు వేల మంది ఉపాధి పొందుతున్నారు అన్నారు తరువాత కాలంలో మరో ప్రభుత్వం అంగడి చిట్టి పన్ను మళ్లీ మొదలుపెట్టిన తదుపరి మళ్లీ నాకు అవకాశం రావడంతో అంగడి బజార్ చిట్టి పన్నుని తొలగించగలిగాను ఆనాటి నుండి ఈరోజు వరకు జగిత్యాలలో తై బజార్ అంగడి చిట్టి పన్ను లేదు అన్నారు రాష్ట్రంలోనే తై బజార్ అంగడి చిట్టి పన్ను లేని ఏకైక మున్సిపల్ జగిత్యాల మున్సిపల్ అన్ని పట్టణాలకు జగిత్యాల మున్సిపల్ ఒ క ఆదర్శం అన్నారు ప్రజా జీవితం ఎవరికైనా ప్రజాభిప్రాయం బట్టి కొనసాగుతది నా జీవితంలో ఒక పది కార్యక్రమాలు ఆదర్శంగా చేశాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ అర్బన్ డే పురస్కరించుకొని వారికి లేక రాస్తున్న జగిత్యాల మున్సిపాలిటీ ఏ విధంగా అయితే నిరుపేదలకు అండగా నిలిచే విధంగా తై బజార్ అంగడి చిట్టి పన్ను పూర్తిస్థాయిలో రద్దు చేయడం జరిగిందో దీనిని ఆదర్శంగా తీసుకొని ఉదాహరణగా తీసుకొని రాష్ట్రంలో కూడా అన్ని మున్సిపాలిటీలలో వీధి వ్యాపారులకు సంబంధించి నిరుపేద వర్గాలకు ఎక్కడ లేని విధంగా అంగడి పన్ను చిట్టి పన్ను వసూలు నిలిపి వేయబడే విధంగా నిర్ణయం తీసుకుని ఆదర్శంగా నిలబడాలని గౌరవ ముఖ్యమంత్రి కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుంది మహిళలకు ఆడబిడ్డలకు ఉచిత రవాణా సౌకర్యం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ ప్యాడి బోనస్ అమలు చేస్తుంది అన్నారు బిజెపి చార్జ్ షీట్ వేస్తే నేను గాంధీభవన్ లో మీడియా సమావేశంలో అడిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న దని అన్నారు.ప్రతినిత్యం అనునిత్యం త్రాగునీరు అందిస్తున్న మున్సిపాలిటీ కేవలం జగిత్యాల మున్సిపాలిటీజగిత్యాల నియోజకవర్గం ఒక ఎడ్యుకేషన్ హబ్‌జేఎన్టీయూ కళాశాల వ్యవసాయ కళాశాల ఉమెన్స్ డిగ్రీ కళాశాల న్యాక్ శిక్షణ కేంద్రం ఒక ఎడ్యుకేషన్ హబ్ గా రూపొందింపబడే విధంగా ముందుకు వెళ్లడం జరిగింది అన్నారు నాలుగు వేల ఇండ్ల నిర్మాణాల గురించి చర్చిస్తూ ఉంటాం కేవలం హైదరాబాద్ మినహా ఎక్కడ కూడా 4 వేల నిర్మాణాలు నిర్మించాలన్న తలంపు ఏ మున్సిపాలిటీ రాలే కేవలం ఒక జగిత్యాల్ కావలసిన స్థల సేకరణ 200 కోట్లతో స్థల సేకరణ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ గాజంగి నందయ్య కొత్తమోహన్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షురాలు పిప్పరి అనిత రాజేందర్ మైపాల్ చాంద్ పాషా రాజేష్ తదితరు పాల్గొన్నారు



## వ్యాపార కేంద్రాలుగా ప్రైవేట్ స్కూల్స్

మొదటి పేజీ తరువాయి..

లేకుంటే పనిష్ మెంట్ పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తారు లేదంటే పరీక్షలు రాయనివ్వరు..తల్లిదండ్రులు ఫిర్యాదులు చేస్తే ఆ స్కూల్స్ పై చర్యలు అసలు ఉండవు...

**అధిక ఫీజుల మోత:**

ప్రతి ప్రైవేట్ స్కూల్స్ లో కమిటీలు ఏర్పాటు చేసి,ఫీజులు నిర్ణయించాల్సి ఉంటుంది కానీ అలా ఎక్కడ జిల్లాలో జరగడం లేదు...స్కూల్స్ లో ఉంటున్న సదుపాయాలు,మౌళిక వసతులు,టీచర్ల ఆధారంగా కమిటీలో ఉన్న సభ్యులు ఫీజులు నిర్ణయించాల్సి ఉంటుంది...కానీ అలా జిల్లాలో ఎక్కడ జరగడం లేదు... స్కూల్ లో ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారో నోటీసు బోర్డులో పెట్టాల్సి ఉన్నపటికీ వాటిని కూడా అమలు చేయడం లేదు..అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యతో వ్యాపారం చేస్తున్నారు..వారి వ్యాపారం ఎలా ఉందంటే మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది.. కరీంనగర్ జిల్లా విద్యాశాఖ పర్యవేక్షణ లోపంతోనే ప్రైవేట్ స్కూల్స్ నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి జిల్లాలో ప్రైవేట్ స్కూల్స్ 338 ఉన్నాయి.. ఆ స్కూల్స్ పై పూర్తి స్థాయిలో ఉన్నతాధికారులు విచారణ చేపడితే నిజానిజాలు బయటకు వస్తాయనే వాదనలు వినిపిస్తున్నాయి.నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్స్ ను గుర్తించి అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో చూడాలి..

## నేడు జిల్లాలో సీఎం పర్యటన

మొదటి పేజీ తరువాయి..

మొత్తం రెండు వేల మందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఏడుగురు ఎస్పీలు, ముగ్గురు అదనపు ఎస్పీలు, 15 మంది డీఎస్పీలు, ఏసీపీలు, 48 మందిసిఐలు, 121 మంది ఎస్ఐలు, 15 మంది మహిళా ఎస్ఐలు, 316 మంది ఎఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్స్, 846 మంది పిసిలు, 384 మంది హోంగార్డులు, 70 మంది క్యూఆర్‌టీలు, 10 మంది స్పెషల్ పార్టీ పోలీసు అధికారులు, సిబ్బందితో పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టరేట్‌లోని హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్, శిలాఫలకాల ప్రారంభోత్సవాల, రూఫ్ టాప్, పబ్లిక్ మీటింగ్, డయాస్, పార్కింగ్ ప్రాంతాల వద్ద ఉండే పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండి, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భద్రతా పరమైన సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా పార్కింగ్, ట్రాఫిక్ డైవర్షన్ సెక్టార్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని సిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, మంచిర్యాల డిసిపి భాస్కర్, కొమురం భీం ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, రాజన్న సిరిసిల్ల అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఏసిపిలు, సిఐలు, ఎస్ఐలు తదితరులున్నారు.

## ద్విచక్ర వాహనాలకు శబ్ద సైలెన్సర్ బిగిస్తే చట్టరీత్యా చర్యలు

### -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:**

ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు మార్చిన, వాహనాలకు శబ్ద సైరన్లు ఏర్పాటు చేసిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. అధిక శబ్దం చేసే 72 ద్విచక్ర వాహన సైలెన్సర్లు , నిబంధనలకు విరుద్ధంగా ఏర్పటు చేసిన 03 పోలీస్ సైరన్లు మంగళవారం అంబేద్కర్ చౌరస్తాలో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లు మార్పు చేసిన,వాహనాలకు నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్లు అమర్చిన చట్ట రీత్యా చర్యలు తీసుకోబడుతాయని అన్నారు.జిల్లాలో రెండు నెలల వ్యవధిలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటుపై పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 72 ద్విచక్ర వాహన సైలెన్సర్లను మరియు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు ఏర్పాటు చేసిన 03 పోలీస్ సైరన్లను గుర్తించి మరోమారు వినియోగించకుండా రోడ్ రోలర్ సాయంతో ధ్వంసం చేయడం జరిగిందన్నారు. శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో వుంచుకొని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నా వాహనాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో నిబంధనలు విరుద్ధంగా వాహనాలకు పోలీస్ సైరన్లు బిగిస్తే వాహనాలు సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా పోలీస్ సైరన్లు బిగించిన సుమారు 10 వాహనాలపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. వాహనా ల కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేయడం జరిగిందన్నారు. వాహనా ల సైలెన్సర్ మార్పు చేసి శబ్ద కాలుష్యానికి కారణమవుతున్నా వారి సమాచారం సిరిసిల్ల ట్రాఫిక్ ఎస్.ఐ 8712656441 , వేములవాడ ట్రాఫిక్ ఎస్.ఐ 8712656440 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ట్రాఫిక్ ఎస్.ఐ రమేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# డబ్బుల కోసం అన్నను చంపిన తమ్ముడు ?

వెల్గటూర్ ప్రభాతవార్త :



వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లి గ్రామంలో సోమవారం రాత్రి దారుణ హత్య జరిగింది కుటుంబ కలహాలు అన్నదమ్ముల మధ్య ఆస్తికి సంబంధించిన గొడవలు చివరికి అన్నను బొమ్మల సుమన్ 36 తమ్ముడు డిలేశ్ సోమవారం రాత్రి దారుణంగా హత్య చేశాడు అన్నదమ్ముల ఇద్దరికీ కుటుంబ కలహాలు ఆస్తి గొడవలు తరచుగా జరుగుతుండేవి కొన్ని రోజుల క్రితం ఇదే విషయంలో తమ్ముడి డిలెశ్ పై అన్న దాడి చేయగా తృట్లో తప్పించుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు మృతుడికి భార్య కుమార్తె ఉన్నారు ఇంట్లో కూర మంచిగా లేదని కోడిగుడ్డు కోసం కిరాణా కొట్టుకు వెళ్లాడు అన్నపై పగ పెంచుకున్న తమ్ముడు ప్రతీకారం కోసం అతను చూసి అతనిని వెంబడించాడు కిరాణం కొట్టు ముందడే పదునైన ఆయుధంతో పొడిచి చంపాడు కోడి గుడ్డు కోసం వెళ్ళిన కొడుకు రాకపోవడంతో తల్లిదండ్రులు దుకాణం వద్దకు వెళ్లేసరికి రోడ్డుపై శవంగా రక్తపు మడుగులో కిరాణం కొట్టు ముందు పడి ఉన్నాడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సిఐ రామ్ నరసింహారెడ్డి ఎస్సై



ఉమాసాగర్ సంఘటన స్థలానికి చేరుకొని అనుమానితులైన తమ్ముడు ఢిల్లీ ష్ అదే గ్రామానికి చెందిన మరొకరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు డ్వాక్ స్క్వాడ్ క్లూస్ టీం రప్పించి వివరాలు సేకరించగా డ్వాగ్ సంఘటన స్థలం నుంచి సరాసరి తమ్ముడి ఇంటిలోకి వెళ్లి అతను ధరించిన షర్టును తీసుకువచ్చి పోలీసులకు అప్పగించింది దానిపై రక్తం మరకలు ఉన్నట్లుగా గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు హత్యకు తమ్ముడు ఒక్కడే చేసినాడా ఇంకా ఎవరైనా సహకరించినారా పోలీసుల వివరాల్లో తెలియాల్సి ఉంది

# సింగరేణి గని ప్రమాదంలో కార్మికుడు మృతి

- బంకర్‌లో పడి సజీవ సమాధి
- మిన్నంటిన కుటుంబ సభ్యుల రోధనలు
- ప్రమాదానికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- కార్మిక సంఘాల డిమాండ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా జిడికె 7ఎల్ఈపి గనిలో మంగళవారం జరిగిన ప్రమాదంలో ఓవర్‌మెన్ సత్యనారాయణ మృతి చెందాడు. ఇసుక బంకర్ వద్ద జరుగుతున్న పనులను పర్యవేక్షిస్తున్న సమయంలో ఒక్కసారిగా ఇసుకలోకి కూరుకుపోయి మృతి చెందాడు. సంఘటన స్థలానికి రెస్క్యూ సిబ్బంది చేరుకొని సహాయక చర్యలు చేపట్టి మృతదేహాన్ని వెలికి తీశారు. ఇసుక బంకర్ వద్ద పనులను పర్యవేక్షిస్తున్న హెడ్ ఓవర్ మెన్ బంకర్‌లో పడి సజీవ సమాధి కావడంతో కార్మిక వర్గం దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మృతదేహాన్ని గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించగా, మృతదేహం వద్ద మృతుని కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ప్రమాదానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. మరణించిన ఉద్యోగి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాగా గనిలో ప్రమాదం జరిగిన కార్మికుడు మృతి చెందడం అధికారుల నిర్లక్ష్య వైఖరితోనే జరిగిందని, రక్షణ చర్యలు సరిగ్గా చేపట్టిన కారణంగానే గని ప్రమాదంలో ఓవర్‌మెన్ మృతి చెందాడని, ప్రమాదానికి కారకులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# ఉద్యోగాలు ఇప్పిస్తా అని మోసం చేసిన ఇద్దరు వ్యక్తుల రిమాండ్

- బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలి
- వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడపల్లి స్వామి అనే వ్యక్తి ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఉద్యోగం ఇప్పిస్తా అని నమ్మించి అతని వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసినందుకు గాను ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించినట్టు వేములవాడ రూరల్ ఎస్ఐ మారుతి తెలిపారు. వివరాల ప్రకారం.... గంగాధర మండలం ఉప్పర మల్యాల కి చెందిన బందరకంటి తిరుపతి ఫిర్యాది స్వామి కి అవుట్ సోర్సింగ్ జాబ్ ఇప్పిస్తా అని 2,60,000 రూపాయలు తీసుకున్నాడని, మంచిర్యాల కి చెందిన గుమ్మా జగన్నాధ రావు అనే వ్యక్తి మున్సిపల్ డేటా ఎంట్రీ జాబ్ ఇప్పిస్తా అని 2,40,000 రూపాయలు తీసుకున్నాడని, తర్వాత జాబ్ గురించి జగన్నాధం ని అడగగా హైదరాబాద్ లో సర్వే జాబ్ వుంది అని పవన్ రాజ్ అనే వ్యక్తి ని పరిచయం చేసి ఇంటర్వ్యూ నిర్వహించి పవన్ 2,80,000 రూపాయలు తీసుకున్నాడని, ఉద్యోగం ఇప్పించక పోవడంతో పాటు ముగ్గురి దగ్గర కలిసి స్వామి వద్ద నుండి మొత్తం 7,80,000 రూపాయలు తీసుకొని ఎలాంటి ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారు. వీరి బాధితులు ఎవరైనా ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగలరని, ఉద్యోగాలు ఇప్పిస్తా అని మోసం చేసే వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలి అని, ఆన్‌లైన్ లో కూడా ఉద్యోగాలు ఇప్పిస్తాం అనే సైట్ ల పట్ల ప్రజలు జాగ్రత్త వహించాలి అని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు.

# దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి


. పెగడపల్లి, ప్రభాతవార్త:

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని మండల విద్యాధికారి సులోచన పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ దివ్యాంగులకు సమగ్ర శిక్ష అభియాన్ నుండి అమలవుతున్న ఎస్ కరెక్ట్ అలవెన్స్ గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వం అన్ని ఉద్యోగాల్లో దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దివ్యాంగుల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు లలిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత, ఉపాధ్యాయులు లచ్చయ్య, ఐఆర్పీలు శ్రీలత, మల్లేశం, సి ఆర్ పి లు రాజమల్లు, మల్లేశం, సంతోష, సిబ్బంది ఆంజనేయ ప్రసాద్, ప్రదీప్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సెపక్ తక్రా పోటీలలో
# సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:




రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల కు చెందిన విద్యార్థి కళ్యాణ్ గుణాకర్ ఆరో తరగతి విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించారు. కామారెడ్డి జిల్లాలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన 14 ఏళ్ల బాలుర సెపక్ తక్రా పోటీలలో సిల్వర్ మెడల్ సాధించారు. పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ విద్యార్థికి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలలో రెండో బహుమతి సాధించడం అభినందనీయమని, విద్యార్థులు మా పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో ప్రత్యేక శిక్షణ తీసుకొని రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత


తంగళ్ళపల్లి,డిసెంబర్ 3,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామ శివారులోని మానేరు నది నుండి ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న గుర్రం శ్రీకాంత్, సూర దేవరాజుల పై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రామ్మోహన్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

## పోలీసుల పేరుతో సైబర్ దోపిడి

వెల్గటూర్, ప్రభాతవార్త, డిసెంబర్ 03:




జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో సైబర్ మోసగాళ్ల వలలో పడి బండారి తిరుపతి అని ఫర్టిలైజర్ వ్యాపారి 90 వేల రూపాయలు మోసపోయాడు. ఇతడి షాపుకు ఎదురుగానే హరీష్ అనే యువకుడు మరో షాప్ నిర్వహిస్తున్నారు. ఇతనికి సోమ వారం ఉదయం పోలీసుల పేరుతో ఓ ఫోన్ కాల్ వచ్చింది. ఏఎస్సై కూతురుకు ఆరోగ్యం బాగాలేదు ఫోన్ పే క్యాష్ తక్షణమే కావాలని ఓ కాల్ వచ్చింది. హరీష్ కు కాల్ చేసింది ఎవరు ఏమి అని అతడు పూర్తిగా తెలుసుకోకుండానే పోలీసులని చెప్పగానే నమ్మేశాడు. ఆ తర్వాత ఇదే విషయమై అతని ఎదురుగా ఉండే బండారి తిరుపతి అనే ఫెర్టిలైజర్ వ్యాపారికి ఫోన్ చేసి డిజిటల్ క్యాష్ లక్ష రూపాయలు పోలీసులకు కావాలని అడిగాడు. వెంటనే లిక్విడ్ కాష్ ఇచ్చేస్తారని హరీష్ చెప్పాడు. తిరుపతికి అంతకు ముందు రోజే ఒకరు లిక్విడ్ క్యాష్ కావాలని చెప్పి ఉండడంతో ఆయన నమ్మి సరే అన్నాడు. ఆ వెంటనే తన స్వగ్రామానికి చెందిన కుమ్మరి వెంకటేష్ కు ఫోన్ చేసి డిజిటల్ మనీ లక్ష రూపాయలు వరకు తెప్పించుకున్నారు. అదే సమయంలో హరీష్ కు ఫోన్ చేసిన సైబర్ నెరగాడు అతని వద్ద నుంచి తిరుపతి నంబరు తీసుకొని తిరుపతికి ఫోన్ చేసి మాట్లాడారు. ఇతనికి నమ్మకం కుదరక తిరిగి హరీష్ కి ఫోన్ చేసి నీవు చెప్పిన వ్యక్తి డబ్బులు పంపించమని కోరుతున్నాడు, పంపించాలా వద్దా అని అడిగారు. దానికి హరీష్ పంపించమని చెప్పడంతో అతను సైబర్ నేరగాడు పంపించిన స్కానర్ కు ఫోన్ పే ద్వారా రూ. 90 వేలు పంపించారు. ఫోన్ పే ద్వారా మనీ సెండ్ చేసిన ఐదు నిమిషాలకు ఇతడు లిక్విడ్ క్యాష్ రాలేదని హరీష్ కు ఫోన్ చేశాడు. పోలీసులు వెంటనే ఇస్తా అన్నారు. కదా ఇంకా ఇవ్వలేదా అని ఇద్దరు కలిసి సైబర్ నేరగాని ఫోన్ కు ఫోన్ చేయగా అది స్విచ్ ఆఫ్ వచ్చింది. పోలీసులు ఏఎస్ఐ అని చెప్పగానే నమ్మాను అసలు ఫోన్ చేసింది ఎవరో నాకు కూడా తెలియదని వెంటనే క్యాష్ ఇస్తామని చెప్పడంతో నమ్మానని హరీష్ చేతులెత్తాడు. దీంతో సైబర్ నేరగాళ్ళ వలలో పడి మోస పోయామని వారు తెలుసుకొని బాధితులు వెంటనే పోలీసులను ఆశ్రయించారు. వివరాలను సేకరించిన పోలీసులు వెంటనే సైబర్ పోలీసులకు సమాచారం ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రజలు బ్యాంకు ఖాతాలను మనీ ఆన్లైన్ ట్రాన్జక్షన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు పదేపదే హెచ్చరిస్తున్న, అవగాహన సదస్సులు పెడుతున్న, సైబర్ నేరగాళ్లు సరికొత్త రూపాల్లో ప్రజలపై వల విసురుతూ దోపిడీ చేస్తూనే ఉన్నారు. మనతో లైవ్ లో మాట్లాడుతూనే మన చేతనే మన ఫోన్ నుంచి డబ్బులు వారి ఖాతాలకు కొట్టించుకునే నైపుణ్యాన్ని అలవర్చుకొని సైబర్ నేరగాళ్లు వస్తున్నారని, ప్రజలందరు జాగ్రత్తగా ఉండాలని తెలియని వ్యక్తులు ఫోన్ కాల్ చేస్తే స్పందించవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## ఎలిగేడు లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

ప్రభాతవార్త ఎలిగేడు:

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మంగళవారం ఎలిగేడు మండల వనరుల కేంద్రంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎలిగేడు ఇన్చార్జి హెచ్ఎం రామ్మోహన్ మాట్లాడుతూ అంగవైకల్యం ఉన్న వారు ఆత్మ నూనత భావము ఉండకుండా అందరిలాగానే అన్ని రంగాల్లో దూసుకుపోవాలన్నారు ఎంతోమంది అంగవైకల్యం కలిగిన వారు ఉన్నత స్థానాల్లో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ఎదగాలన్నారు ఈ కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి సంతోష్ రమేష్ నారాయణ శిరీష కళావతి శ్వేత లతూపాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# మందకృష్ణపై మండిపడ్డ అంబేడ్కర్ మాల సంఘ నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త



స్వలాభం కోసం 30సంవత్సరాలుగా మాదిగలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నది మందకృష్ణ మాదిగని ఆయన అంబేడ్కర్ మాల సంఘ నాయకులు మండిపడ్డారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మనువాదుల పార్టీతో చేతులు కలిపిన నీవు మళ్లీ మనువాదు అనడం ఎంతవరకు చేస్తామన్నారు. మాదిగ దండోరా వల్లే అంబేడ్కర్ సంఘాలు ఐకమత్యం కూలిపోయిందని, కొన్ని పార్టీలకు తొత్తుగా పనిచేస్తూ మాదిగ జాతిని మోసం చేస్తున్నారని ఆరోపించారు. మందకృష్ణ ఎన్ని జిమ్మిక్కులు చేసిన వర్గీకరణ జరగదని, తెలంగాణ రాష్ట్రంలో 15రోజుల్లోనే మాలలు వారి ఐక్యతను చాటేందుకు మొన్న జరిగిన సింహగర్జనని దానికి నిదర్శమన్నారు. మాలల సింహగర్జనకు హాజరైన మాల సింహాలలను చూసి మందకృష్ణలో వణుకు మొదలైందన్నారు. ఈ సమావేశంలోనాయకులు బలిజ రాజరెడ్డి, ఉయ్యాల శోభన్, బద్ది మురళి, భూపెల్లి నగేష్, నరేష్, సురేష్, రాజేష్, శ్రావణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మున్సిపల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆదేశాల మేరకు ఈ నెల 1 నుండి 9వ తేది వరకు పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. మంగళవారం మున్సిపల్ అర్బన్‌డే కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక శానిటేషన్, పారిశుద్ధ్య పనులు, అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సాయిరాంపుర చిల్డ్రన్స్ పార్క్‌లో వికలాంగులతో సమావేశం నిర్వహించి వారిని సందర్శించారు. మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య, కమీషనర్ బట్టు తిరుపతి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నుండి కార్గిల్ చౌరస్తా వరకు కౌన్సిలర్లు, మెప్మా, కార్యాలయ సిబ్బందితో పాటూ ర్యాలీ చేపట్టారు. బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి లబ్ధిదారులకు రూ. 2కోట్ల 10లక్షల చెక్కులను మున్సిపల్ చైర్మెన్ పంపిణీ చేశారు. మహిళా స్వశక్తి భవన్‌లో సాంస్కృతిక భరతనాట్యం, జానపద గేయాలు, పలు కార్యక్రమాలు, పారిశుద్ధ్య కార్మికులలో ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి ప్రశాంసపత్రాలు అందజేశారు. అల్లమయ్యగుట్ట ఏరియాలో యూపీహెచ్‌సీ, అమృత్ 2.0లను ఎమెల్యే శంకుస్థాపన చేశారు. పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరం ఏర్పాటు చేసే ఆరోగ్య శాఖ సిబ్బందిచే పలు హెల్త్ చెకప్ నిర్వహించి, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పీపీ కిట్స్, సబ్బులు, కొబ్బరినూనె, యూనిఫామ్‌లు, బట్టలు సీడీఎంప ఫాల్గున్‌కుమార్, చైర్మెన్, కమీషనర్‌తో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలు వార్డు కౌన్సిలర్లు, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## కాసోజు శ్రీకాంతచారి చిరస్మరణీయుడు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ మలిదశ పోరాటంలో తొలి అమరుడు నల్గొండ జిల్లాకు చెందిన కాసోజు శ్రీకాంతచారి ఆయన ఆత్మబలిదానం తర్వాతే తెలంగాణ ఉద్యమం ఊపందుకుందని, శ్రీకాంతచారి చిరస్మరణీయుడని పలువురు కొనియాడారు. పట్టణంలో శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులపై ప్రభుత్వం దమనకాండ, అరెస్టలను చూసి శ్రీకాంత్ తట్టుకోలేక, ఆ ఉద్వేగంలో కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో తన చావుతోనైనా ఈ ప్రభుత్వంలో చలనం తీసుకురావాలని ఆత్మాహుతికి యత్నించాడనన్నారు. కాలిన గాయాలతో కామినేని, యశోద, ఉస్మానియాతో పాటూ చివరికి అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ డిసెంబర్ 3, 2009న ప్రాణాలు విడిచారన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసి అమరుడైన శ్రీకాంతాచారి తెలంగాణ ప్రజలందిరి గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయాడరన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెజ్జారపు భూమాచారి, ఇల్లెందుల రాజు, బెజ్జారపు శ్రీనివాస్, తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్, రంగయ్య, లింబాద్రి, శేఖర్, మల్లేశం, గంగాధర్, శంకర్, వెంకటరమణ, విశ్వబ్రాహ్మణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద పెళ్లికి పుస్తెలు, మట్టెల పంపిణీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



ఓంకారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామానికి చెందిన స్వశక్తి సంఘ సభ్యురాలు కల్లెడ రాధ కూతురు నవిత పెళ్లికి రూ. 20వేల విలువ గల బంగారు పుస్తెలు, వెండి మట్టెలు కానుకగా అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు తాళ్లపల్లి శేఖర్‌గురూజీ, మానస దంపతులు మాట్లాడుతూ పేద మహిళలకు ఆర్థికంగా గానీ, ఆరోగ్యపరమైన సేవలందిండానికి ఓంకారం ఫౌండేషన్ ముందుంటుందన్నారు. ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అద్భుతమని, తనను ఆహ్వానించడం చాలా ఆనందమని, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేసి పేద ప్రజలకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శంకర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు భారతి, సంధ్య, సీసీలు సురేందర్, సంతోష్, లావణ్య, శాంత, అనూష తదితరులు పాల్గొన్నారు.

## ప్రవాసీ ప్రజావాణిలో ఫిర్యాదు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని మోహన్‌రావుపేట్ గ్రామానికి చెందిన శనిగారపు అరవింద్, మోర్తాడ్ మండలం షాట్పల్లి గ్రామానికి చెందిన కొ ండ్రు సాగర్‌లు ఉపాధి నిమిత్తం థాయిలాండ్ దేశానికి వెళ్లి అక్కడ ఇబ్బందులు పడుతున్నారని కుటుంబ సభ్యులకు తెలియగానే కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, జేఏసీ అధ్యక్షుడు గుగ్గిళ్ల రవిగౌడ్‌ల సూచన మేరకు కా ంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాస్‌రావుని సం ప్రదించారు. దీంతో ప్రవాసీ ప్రజావాణి ఆద ఆవరా ముఖ్యమంత్రికి అంబాసిడర్ డాక్టర్ బియం వినోద్, మంద భీమ్‌రెడ్డిలతో కలిసి వినతిపత్రం అందజేసి, డాక్టర్ చిన్నారెడ్డితో చర్చించినట్లు శ్రీనివాస్‌రావు తెలిపారు



## గ్రామ సభను బహిష్కరించిన రైతులు

భీమారం, ప్రభాతవార్త



కలిగోట సూరమ్మ చెరువు కుడికాలువ నిర్మాణం చేయుటకు భూసేకరణ నిమిత్తం వారం రోజుల క్రితం ప్రాథమిక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని, ఇట్టి ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ భూములు ఇచ్చుటకు నిరాకరిస్తూ రెవెన్యూ అధికారులు నిర్వహించినటువంటి గ్రామ సభను బహిష్కరించి గోవిందారాం రెవెన్యూ పరిధిలోని గోవిందారాం, దేశాయిపేట్, రాజలింగంపేట్ భూనిర్వాసిత బాధితులందరూ కలిసి ఇట్టి భూసేకరణ నిలుపుదల చేసి మాకు న్యాయం చేయాలని ఏకగ్రీవ తీర్మాణం చేయడం జరిగింది. ఈ భూసేకరణలో పూర్తిగా చిన్న, సన్నకారు రైతులు ఉన్నాయని, మా కుటుంబం జీవనాధారం ఈ భూములపై ఆధారపడి ఉందని, మా కుటుంబ పోషణ జరగాలంటే ఈ భూములే మాకు ఆధారమని, ఇట్టి భూమిని ఇచ్చుటకు మేము అంగీకారంగా లేమని, గ్రామ సభను బహిష్కరిస్తూ ఎలాంటి సంతకాలు చేయకుండా ఏకవాక్య తీర్మాణం చేసినట్లు తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు భూసేకరణను నిలుపుదల చేస్తూ ప్రాథమిక నోటిఫికేషన్ రద్దు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు బందెల మల్లయ్య, ఏనుగు సత్యంరావు, గోపు మల్లయ్య, అనంతరెడ్డి, అంజిరెడ్డి, గంగారెడ్డి, నారాయణరెడ్డి, భూమక్క, భూమారావు, గంగరాజు, జమీల్, మల్లేశం, రవి, భూమయ్య, మధుకర్, మురళి, రాజేందర్, జలపతిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

### -పలు అభివృద్ధికి పనులకు భూమిపూజ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ఎమెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంతో పాటూ మండలానికి సంబంధించిన రూ. 35లక్షల 25వేల 5వందల విలువ గల సీయంఆర్ఎఫ్ చెక్కులను ఎమెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ మంగళ వారం అందజేశారు. అనంతరం పట్టణంలో రూ. కోటి 40లక్షలతో నూత నంగా నిర్మించబోయే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, పట్టణంలో నీటి సరఫరా కోసం అమృత్ స్కీం కింద రూ. 43కోట్లతో నిర్మించబోయే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, పలు వార్డుల కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బుల వసూల్‌లో అఖిల భారత యాదవ మహాసభకు సంబంధం లేదు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

కొంత మంది సంఘం పేరు చెప్పి డబ్బులు కలెక్షన్ చేస్తున్నారని, వారి స్వార్థానికి మన అఖిల భారత యాదవ మహాసభకు ఎటువంటి సంబంధం లేదని యాదవ సంఘనాయకులు అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంత మంది ఎన్ని సంఘాలు పెట్టుకున్న వాళ్ల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని, అఖిల భారత యాదవ మహాసభ ముందు అన్ని సంఘాలు కాలగర్భంలోనే కలిసిపోయరన్నారు. భారత యాదవ మహాసభకు స్టేట్ సంఘం జిల్లా మండల సంఘం, గ్రామ సంఘం కాదని భారతదేశం నలు దిక్కుల ఉన్నదని, సంఘం కోసం ఎప్పుడు ఎక్కడ సంఘ అభివృద్ధి కోసం డబ్బులు వసూలు చేయలేదన్నారు. ఈ సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ కోరుట్ల మండలాధ్యక్షుడు కొడవేని దేవయ్య, పట్టణాధ్యక్షుడు సంపేట ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేష్‌యాదవ్, జిల్లా కార్యదర్శి కల్లూరి దేవయ్య, కార్యవర్గ సభ్యులు గడెల రాజు, యాదవ సంఘ సభ్యులు బీనవేణి రాజు, తొట్ల రంజిత్, కొక్కెర శంకర్, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం లోనే రాష్ట్రం అభివృద్ధి జరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జగిత్యాల పట్టణ 29వ వార్డులో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మంజూరైన లలితా మాత సారీ సెంటర్ ను, 41వ వార్డు లో గాయత్రి విశ్వ కర్మ భవనం లో వసుధ పూజా స్టోర్ ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అంగడి బజార్ కూరగాయల మార్కెట్లో పట్టణ ప్రగతి నిధులు 30 లక్షలతో నిర్మించిన 21 స్టాల్స్ ను ప్రారంభించారు. అంగడి బజార్ నుండి దేవిశ్రీ గార్డెన్ వరకు ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు దేవి శ్రీ గార్డెన్స్ లో 164 మహిళా పొదుపు సంఘాలకు 2 కోట్ల 18 లక్షల బ్యాంకు లింకేజీ చెక్కులను పంపిణీ చేశారు చిరు వ్యాపారులకు 25 లక్షల స్ట్రీట్ వేండర్ చెక్కులను పంపిణీ చేశారు 13 మహిళా సంఘాలకు మరియు 63 మంది లబ్ధిదారులకు 3కోట్ల 20 లక్షల ఇందిరా మహిళా శక్తి చెక్కులను పంపిణీ చేశారు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు దుస్తులు, సబ్బులు, సేఫ్టీ కిట్స్ అందజేశారు ఉత్తమ పారిశుద్ధ కార్మికులకు అవార్డు అందజేసి శాలువా తో సన్మానించారు. ఇందిరా మహిళ శక్తి కార్యక్రమంలో భాగంగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు 9లక్షల ప్రోసీడింగ్ కాపీని లబ్ధిదారుకు అందజేశారు. టిపిసిసి స్పోక్స్ పర్సన్ శ్రీనివాస్ గారితో కలిసి మున్సిపల్ మేప్మ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించారు. మున్సిపల్ కార్మికుల తో కలిసి సహా పంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి స్పోక్స్ పర్సన్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు పంబాల రామ్ కుమార్ ,కప్పల శ్రీకాంత్, అనుమళ్ళ కృష్ణ హరి, క్యాధసు నవీన్, బొడ్ల జగదీష్, పిట్టధర్మరాజు, పద్మావతి పవన్, జయశ్రీ, కోలగాని ప్రేమలత సత్యం ,అల్లే గంగసాగర్, మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్, మేప్మా తివీ శ్రీనివాస్, నాయకులు రవీందర్ రావు , ఓద్ది రామ్మోహన్రావు దాసరి ప్రవీణ్, రంగు మహేష్, గట్టు రాజు ,శ్రీనివాస్, శ్రీ రామ్ బిక్షపతి, శంకే మహేష్, టీఎంసీ రజిత, కౌన్సిలర్ లు, నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీర్పూర్ మండలంలో పర్యటించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

## -పట్టభద్రులకు బాసటగా ఉంటా

ప్రభాతవార్త బీర్పూర్ డిసెంబర్ 3.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో మంగళవారం రోజు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పర్యటించి పలువురు పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలిపాలని కోరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు (లీతీళీ) మినిమమ్ బేసిక్ శాలరీ కనీస వేతన చట్టం అమలుకు కృషి చేస్తానని వెల్లడించారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజారిటీ తో గెలిపిస్తే నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తానని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రంధాలయాలను బలోపేతం చేసి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేట్ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవల అమలుతో పాటు, హెల్త్ కార్డులుజారికి కృషి చేస్తానని అన్నారు.. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు స్కాలర్షిప్ బకాయిలు రాక ఇబ్బందులు ఎదురుకుంటున్నారని.. వారికీ పెండింగ్ బకాయిలు ప్రభుత్వం నుండి ఇప్పించెందుకు కృషి చేస్తానాని అన్నారు. కేజీబీవి లలో పని చేస్తున్న కాంట్రాక్టు టీచర్లకు తమకు ఉద్యోగ భద్రత లేదని, వారు వాపోతున్నారని, వారికి లీగిళీ అమలు తో పాటు టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని ,విద్య రంగం నుండి వచ్చిన తనకు, ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ట భద్రుల సమస్యల పై పూర్తిగా అవగాహనా ఉందని... వారి సమస్యల పరిష్కారం కోసం చిత్త శుద్ధి తో పని చేస్తానని హామీ ఇచ్చారు... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని వేడుకొన్నారు.. ఓటు నమోదు కు డిసెంబర్ 09వరకు ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని ప్రతి ఒక్క పట్ట బద్రుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## కుమారుడి జ్ఞాపకార్థం విద్యార్థులకు టీషర్ట్స్ అందజేత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త




జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన పన్నాల లక్ష్మి తన కుమారుడు పన్నాల శ్రీనివాస్ రెడ్డి అకాల మరణం చెందగా కొడుకు జ్ఞాపకాలతో జీవిస్తున్న మృతుని కుటుంబీకులు అతని స్మారకార్థం తమవంతుగా తోచిన సహాయాన్ని చేయాలని భావించి ఇందుకుగాను లక్ష్మీపూర్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విద్యార్థుల సౌకర్యం కొరకు వంద టీ షర్ట్ లను మంగళవారం రోజున పాఠశాల ఆవరణ యందు పాఠశాల హెచ్ఎం కు అందజేశారు ఈ కార్యక్రమంలో పన్నాల జీవన్ రెడ్డి గాయత్రి సరోజ విజయ సుజాత మల్లీశ్వరి శ్రీనివాస్ హరికృష్ణతోపాటు విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

## విద్యుత్ అంతరాయ సూచన

ప్రభాతవార్త బీర్పూర్ డిసెంబర్ 3.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల విద్యుత్ వినియోగదారులకు ముందస్తు విద్యుత్ త్ అంతరాయ సూచనలు ఏ.ఈ శ్రీనివాస్ తెలియ జేశారు. 04 బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు132 రేజు సబ్ స్టేషన్ ధర్మపురి లోని బ్రేకర్ ల యొక్క మెయింటెనెన్స్ కలదు కావున బీర్పూర్, కొలువై, మంగెల సబ్స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున వినియోగదారులు మరియు రైతులు గమనించి సహకరించగలరని బీర్పూర్ మండల విద్యుత్ అధికారులు ఏఈ శ్రీనివాస్ తెలియజేశారు.

## రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జయంతి

### -నివాళులర్పించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీఎస్ రాజు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు నాయకులు మాట్లాడుతూ దేశ చరిత్రలో శాశ్వతమైన ముద్ర వేసే జాతీయ నాయకుడు చాలా అరుదుగా వస్తారు. అతను దాని ప్రజల విధిని రూపొందించడానికి దేశం యొక్క వర్తమానాన్ని రూపొందిస్తాడు. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అలాంటి వారిలో ఒకరు. భారత రాష్ట్రపతిగా ఎన్నికై, స్వాతంత్ర్యం వచ్చిన వేళ, రెండుసార్లు అత్యున్నత పదవిని అలంకరించిన ఏకైక వ్యక్తి. సాహసోపేతమైన స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరు అని అన్నారు. ఈరోజు ఆయన జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ తిరిబి రాజు, పుప్పాల సత్యనారాయన, జిల్లా ప్రధానకార్యదర్శి అక్కినపెల్లి కాశీ నాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, నారెందుల శ్రీనివాస్, వేముల దేవారజం, రామచంద్రం, చిట్ల గంగాధర్, ప్రసాద్ రావు, బొందుకురి శ్రీనివాస్, ఎడమల వెంకట్ రెడ్డి, సిరిపురం గంగారాం , కొత్తకొండ బలన్నా తదితరులు పాల్గొన్నారు..



# జగిత్యాల వార్త

## జగిత్యాల నియోజకవర్గ పాస్టర్స్ కమిటీ ఎన్నిక

ప్రభాతావార్త, జగిత్యాల టౌన్:



జగిత్యాల నియోజకవర్గ పాస్టర్స్ ,ఇవాంజలిస్టుల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం జగిత్యాల సిఎస్ ఐ కమ్యూనిటీ హాల్ లో ఓటింగ్ నిర్వహించి ఎన్నుకున్నట్లు పాస్టర్ తిమోతి జయరాజు తెలిపారు.. ఈ అసోసియేషన్ కి చైర్మన్ గా డాక్టర్ జివరత్నం వ్యవహరిస్తారని తెలిపారు... నూతనంగా ఎన్నుకోబడిన నియోజక వర్గం అసోసియేషన్ కమిటీ సభ్యుల వివరాలు ఆయన వెల్లడించారు...అందులో అధ్యక్షుడిగా సెల్వాన్, జనరల్ సెక్రటరీగా కాళేబు వైస్ ప్రెసిడెంట్ జోసెఫ్, జయింట్ సెక్రటరీ రాకేష్, ట్రేజరర్ సంతోష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సమూయేలు, కమిటీ సభ్యులు అబ్రాహాము, హానోకు, పౌలు, జొనా, రాజ్ కుమార్ ఎన్నికయ్యారు..అదేవిధంగా చీఫ్ అడ్వైజర్స్ గా మోషే, సంజీవ్, స్వామి లు ఎన్నికైనట్లు తెలిపారు... నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ కి గొల్లపల్లి మండలం, కోరుట్ల మండలం అసోసియేషన్ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు...ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని ఐదు మండలాల్లో( జగిత్యాల అర్బన్, రూరల్, బీర్పూర్, సారంగాపూర్, రాయికల్) ఉ న్నపాస్టర్స్, ఇవాంజలిస్టులు పాల్గొన్నారు..

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

### -టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల టౌన్ డిసెంబర్ 3:

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 2025 క్యాలెండర్లను, డైరీలను సభ్యులకు అందజేశారు. డిసెంబర్ 17 న జాతీయ పెన్షనర్స్ దినోత్సవం ఘనంగా జరపాలని తీర్మానించారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించాలని, మార్చి 2024 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి రావాల్సిన జి.పి.ఎఫ్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ సాలరీ, తదితర ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని, వైద్య ఖర్చుల బిల్లులు సత్వరం చెల్లించాలని, పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వంను కోరారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాతం, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల అశోక్ రావు, కే. సత్యనారాయణ మహిళా కార్యదర్శి కరుణ,,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, ఉప్పుగళ్ల మురళీధర్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, మెట్ పల్లి అధ్యక్షుడు గంగాదర్, మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కార్యదర్శి దుబ్బేశం, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ ఆది కి వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు టి ఎస్ యు టి ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్, అంబటి భూమేశ్వర్ లు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల శాపంగా మారిన నూతన పెన్షన్ విధానం మొదట కేంద్ర ప్రభుత్వ సూచనలకు అనుగుణంగా 2003 డీ ఎస్ సి ఉపాధ్యాయిలను పాత పెన్షన్ విధానాలోకి తీసుకువస్తూ మిగితా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులను పాత పెన్షన్ విధానాన్ని కల్పించాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు 317 లో మంత్రివర్గ ఉపసంఘం వెంటనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగదంపతులకు అవకాశం కల్పించాలి, కస్తూరిబా పాఠశాల సిబ్బందికి కనీస వేతనాన్ని అందజేయాలనీ, గురుకుల పాఠశాల లో పనివేళలా సమయాన్ని సవరించాలని కోరారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:
మెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఆర్. వెంకటేశ్వరరావు, స్థానిక కూరగాయల వ్యాపారి మొబీన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఉత్తమ ఫలితాల సాధన, విద్యార్థుల హాజరు పెంపునకు అదనపు తరగతులను నిర్వహిస్తున్నామని, కళాశాలకు వివిధ గ్రామాల నుండి విద్యార్థులు మధ్యాహ్న భోజనం లేకుండానే కళాశాలకు వస్తున్నారని గ్రహించి పరీక్షలకు ముందు 3నెలల పాటు గత రెండు సంవత్సరాల నుండి ఈ కార్య క్రమాన్ని చేపడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రావులపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి కళాశాలలోని ప్రిన్సిపాల్, సిబ్బంది మరియు పట్టణంలోని దాతలు సహకరి స్తున్నారని, గత రెండు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం ద్వారా సకాలంలో విద్యార్థులకు పోషకాహారం లభించి విద్యార్థుల హాజరు శాతం, పరీక్షలలో ఫలితాలు మరియు అడ్మిషన్లు



ఘనణీయంగా పెరిగాయని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. కార్యక్రమానికి స్వతహాగా సహకరిస్తున్న కళాశాల సిబ్బంది ని, దాతలను కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు.

# వర్గీకరణ అమలుకై చలో మల్లాపూర్

మల్లాపూర్,ప్రభాతవార్త:
మండల కేంద్రంలో మల్లాపూర్ మండలంలోని అన్ని గ్రామాల మాదిగ కుల సంఘాల పెద్ద మనుషుల ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం తేదీ 5 రోజున మల్లాపూర్ మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకై మాదిగ మరియు మాదిగ ఉపకులాల ర్యాలీ కార్యక్రమం కొరకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. మల్లాపూర్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర దేవస్థానం నుండి తహసిల్దార్ గారి ఆఫీస్ కు ర్యాలీ వెళ్లడం జరుగుతుంది అక్కడ వర్గీకరణ అమలు కొరకై తాసిల్దారు గారికి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది. దీని కొరకు మండ లంలోని మాదిగ మరియు మాదిగ ఉపకులాల సంఘాల సభ్యులు మరియు యువత స్వచ్ఛం దంగా రావాలని చలో మల్లాపూర్ పిలుపునివ్వడం జరిగింది.. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్ల బుచ్చయ్య గారు మరియు అంబేద్కర్ సంఘం సీనియర్



నాయకులు పెంటపర్తి అశోక్, ఎర్ర రమేష్, నూతిపల్లి దామోదర్ మోతె రమేష్, ఎర్ర రాజు పెద్దిరెడ్డి లక్ష్మణ్ సుద్దాల నాగరాజు మకిలి కార్తీక్ నల్ల రాజేశ్వర్ ఎర్ర రవిదాస్ మకిలి రాకేష్ కొత్తూరు రాజు కడకుంట్ల కాశీరాం జిల్లా రాజన్న చెప్యాలా నరేష్ అన్ని గ్రామాల మాదిగ సంఘాల కుల పెద్ద మనుషులు రావడం జరిగింది.

# యస్‌యస్‌ఏ ఉద్యోగుల సమ్మెకు టీజీయుయస్ సంపూర్ణ మద్దతు

### జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు

మెట్‌పల్లి అర్బన్:
ప్రభాతవార్త సమగ్ర శిక్ష అభియాన్ యస్ . యస్. ఏ. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జిల్లా కేంద్రంలో ఈ నెల 6, 7 తేదీలలో నిర్వహిస్తున్న రిలే నిరసన దీక్షలకు మరియు ఈ నెల 9 నుండి చేపట్టబోతున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం టీ. జీ. యు. యస్. సంపూర్ణ మద్ద తును తెలుపుతున్నట్లు జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్ లు మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. సమగ్ర శిక్ష అభియాన్‌లో ఉద్యోగులకు కనీస వేతన చట్టం అమలు కావడం లేదని, వెట్టి చాకిరి విధానం అమలవుతుందన్నారు. రాష్ట్ర వ్యా ప్తంగా ఈ విభాగంలో సుమారుగా 19,360 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు అని ఉద్యోగులు ఏళ్ళ తరబడి పనిచేస్తున్నప్పటికీ,



పనికి తగిన వేతనం లభించడం లేదు, ఉద్యోగ భద్రత లేకపో వడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందన్నారు. ఉద్యోగుల సంక్షే మం దృష్ట్యా సమ్మెను నివారిం చడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల మినిమం టైం స్కేలు వర్తింపజేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# శ్రీకాంతాచారికి నివాళులర్పించిన స్వర్ణకార సంఘం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



తెలంగాణ మొదటి దశ పోరాటంలో తొలి అమరుడై ప్రాణాలు కోల్పోయిన కాసోజి శ్రీకాంతచారికి మెటుపల్లి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నివాళులు అర్పించారు. శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఆయన త్యాగాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి ,ఇల్లెం దుల శ్రీధర్, నాంపల్లి మారుతి ,కోటగిరి సంతోష్ ,సుంకం మహేందర్, వంగల మహేందర్ ,శ్రీధర్, కలికోట రాంబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కు అందించిన ఎమ్మెల్యే

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని రాజేశ్వర్‌రావుపేట గ్రామానికి చెందిన బి.సాయిదేవి కి మంజూరైన ఎల్ ఓసి చెక్కును ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మంగళవారం ఆమెకు అందచేశారు. బాధితురాలి కి చికిత్స నిమిత్తం మంజూరైన రూ. ఒకలక్ష విలువగల చెక్కును బాధితురాలికి అందజేసిన కోరుట్ల ఎమ్మెల్యే కు ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు ఇన్సూరెన్స్‌పత్రాల అందజేత

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మెట్‌పల్లి కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో మం గళవారం తిమ్మాపూర్ లోని సింగిల్ విండో కా ర్యాలయంలో రైతులకు ఇన్సూరెన్స్ పత్రాలు అందజేశారు. సంవ త్సరానికి 450 రూపా యలు చెల్లించిన వారికి సుమారు నాలుగు లక్షల వరకు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని రైతులకు వివరించారు. ఈ కార్య క్రమంలో మెట్‌పల్లి కేడీసీసీ మేనేజర్ రేవంత్ సూపర్వైజర్ దిలీప్ సింగిల్ విండో చైర్మన్ బాసశ్రావణ్, రైతులు భూమారెడ్డి, రాజేశుని శ్రీనివాస్, కొమ్ముల రాజు, లింగారెడ్డి, కరుణాకర్, నరేందర్ రెడ్డి, రాజేశుని భూమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

# అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షులుగా శ్రీధర్

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



జగిత్యాల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ బాడీ మీటింగ్ సంఘ సభ్యుల సర్వసభ్య సమావేశం మంగళవారం స్థానిక వివేకనంద స్టేడియంలో హాల్లో జరిగిన సమావేశంలో నూతన జిల్లా అధ్యక్షుడిగా గంగుల శ్రీధర్ ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశంలో సభ్యులందరూ తీర్మానం చేసి నూతన అధ్యక్షుని సన్మానం చేయడం జరిగింది అనంతరం నూతన అధ్యక్షులు గంగుల శ్రీధర్ మాట్లాడుతూ నా చిన్నతనం నుండి క్రీడలపట్ల అవగాహనతో క్రీడల్లో రాణించాలని ప్రత్యేక విద్యార్థిని కోరుకునే వాడిని ఈ అవకాశం వలన నాకు జిల్లా అధ్యక్షునిగా సంఘ సభ్యులు పెద్ద బాధ్యతగా ఇవ్వడం వలన నాకు మరింత బాధ్యత పెరిగింది నేను సంఘం కొరకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని క్రీడాకారులకు క్రీడా ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు వలన మన అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి పోటీల వలన మన సంఘం కు మంచి గుర్తింపు లభించిందని ఈ పేరును ఎల్లవేళలా మనము కాపాడుకుంటూ సంఘము కొరకు అందరం కలిసికట్టుగా కృషి చేయవలసిందిగా సంఘ సభ్యులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో అంజయ్య. జి రాందాస్. రమేష్ జాయింట్ సెక్రెటరీ ఎల్ జ్యోతి. కోశాధికారి బి కొమురయ్య సంఘ సభ్యులు ప్రశాంత్ అశోక్ మరిపెల్లి కార్తిక్. సిహెచ్ రవళి నీరెళ్ళ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తా

### -మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త :



మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ యాడ్ ను మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు బార్దన్ సంచులు తక్కువ ఉండడంతో ఉన్నతాధికారితో మాట్లాడి బుధవారం రోజున 3000 బార్దన్ సంచులు మార్కెట్ యార్డ్ కు వస్తాయని అన్నారు అలాగే రైతులకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని వడ్ల కొనుగోలు సొసైటీ అధికారులు సూచించారు. రైతులను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి సూపర్వైజర్ హరికృష్ణ ఆపరేటర్ సతీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### - కలెక్టర్ సత్యప్రసాద్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిర్వాహకులు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట సామాగ్రిని పరిశుభ్రంగా ఉంచుకొని వంటలు శుభ్రంగా చేసి విద్యార్థులకు అందించాలని సూచించారు. అనంతరం మోడల్ స్కూల్ ను పరిశీలించి. వర్ష కొండ గ్రామంలో నిర్మాణంలో ఉన్న సబ్ సెంటర్ ను పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, తహసిల్దార్ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**-వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల జిల్లా పౌరసంక్షేమ సమితి వారి ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని శ్రీ సత్య సాయి సేవ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దివ్యాంగులందరికీ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఏడాది క్రితం ఇదే రోజు రాష్ట్రంలో ప్రజా పాలనకు నాంది పలికింది అన్నారు.ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గత నెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణంలో 1000 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ల ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.ఇప్పటికే రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు.ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షల వరకు పెంపు,200 యూనిట్లకు ఉచిత కరెంటు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు. జిల్లాలో ఇప్పటికే 9800 మంది దివ్యాంగులకు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది అన్నారు. దివ్యాంగుల క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు వీల్ చైర్స్, ఉపకరణాలు అందించామన్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు ట్రాన్స్ జెండర్లకు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.త్వరలోనే బంకును ప్రారంభించుకోబోతున్నాం అన్నారు. రాష్ట్రం అప్పుల కుప్ప అయిన ఎక్కడ కూడా సంక్షేమం,అభివృద్ధి ఆపడం లేదన్నారు.రాబోవు రోజుల్లో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.భవిష్యత్ లో వారికి 3 రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు.102 గంటలకు మ్యారేజ్ ఇన్సెంటివ్ కింద ఇచ్చే లక్ష రూపాయలను ఇవ్వడం జరిగిందని తెలిపారు.అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుంది అన్నారు.మా ప్రభుత్వం ఎలాంటి కక్ష సాధింపు చర్యలు పాల్పడడం లేదు అన్నారు. మహిళలను లక్ష అధికారులు చేయడానికి ఆనాడు పావలా వడ్డీకే వైఎస్ రాజశేఖర్ రెడ్డి రుణాలు అందించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులు చేయడానికి ఇందిరా శక్తి పథకాన్ని ప్రారంభించారు అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇందిరా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకున్నాం అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ లావణ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, బియ్యం కార్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్ జాగిరి శైలు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా కాంగ్రెస్ నేత చక్రధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**-వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసిన కాంగ్రెస్ నేతలు**

తంగళ్ళపల్లి,డిసెంబర్ 3,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని ప్రభుత్వ వయో వృద్ధుల ఆశ్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కనిమెని చక్రధర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేసి సంబరాలు జరిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చక్రధర్ రెడ్డి నిండు, నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండి, భవిష్యత్తులో మంచి పదవులు అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నం లక్ష్మణ్ గౌడ్,మాదాటి తిరుపతి యాదవ్,ఎడ్ల తిరుపతి,ఆసాని మహిపాల్ రెడ్డి,ఆకుల పరశురాములు,సాయి గౌడ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు



**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

ఇందిరా మహిళా శక్తి సంఘాలకు చెక్కుల పంపిణీ మహిళా అభివృద్ధి కి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణం లోని బతుకమ్మ ఘాటు వద్ద మంగళవారం నిర్వహించిన అర్బన్ డే వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇందిరా మహిల శక్తి 57 సంఘాలకు 6 కోట్ల 84 లక్షల రూపాయల చెక్కును సిరిసిల్ల పట్టణ సమైక్య , పీఎం కింద 100 మంది విధి విక్రయదారులకు 50 లక్షల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. మున్సిపల్ ఆఫీసు లో సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికి సంవత్సరం పూర్తయిన నేపథ్యంలో అర్బన్ డే వేడుకలు ఒక పండగల నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉమ్మడి జిల్లా మంత్రుల సహకారంతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా 110 కోట్ల ప్రయాణాలు తో జీరో టికెట్ల మీద 3740 కోట్లు అందించడం జరిగింది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద 800 కోట్ల పైచిలుకు అందజేశామన్నారు.మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అమలు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో ఇప్పటివరకు 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు పెద్దపల్లి లో జరిగే బహిరంగ సభలో మరో తొమ్మిది వేల ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో డీఎస్సీ నిర్వహిస్తే మళ్లీ మొన్న ప్రజా ప్రభుత్వంలో 12 వేల పై చిలుకు ఉపాధ్యాయ నియామకాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ లావణ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప, వార్డు కౌన్సిలర్ దేవదాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## శుభోదయ పాఠశాలలో శీతకాలపు వేడుకలు

తంగళ్ళపల్లి,డిసెంబర్ 3,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సరస్వతీ శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శీతాకాలపు వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు.చలి కాలము శిశిర ఋతువు,వసంత ఋతువుకు మధ్య ఉండే కాలము అని విద్యార్థులకు తెలియజేశారు. శీతాకాలంలో చల్లని పదార్థాలకు దూరంగా ఉండి పిల్లలు,పెద్దలు వెచ్చగా ఉండడానికి స్వెటర్లు ధరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి,కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్,ప్రీ ప్రైమరీ ఇన్చార్జి పద్మశ్రీ,ఉపాధ్యాయులు సరిత, కీర్తన,స్రవంతి,శిరీష,అఖిల,స్వర్ణమ్మ,పీఈటీ ప్రణయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఆశా వర్కర్ల నిరసన

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రావాల్సిన పెండింగ్ బిల్లు లు చెల్లించాలని కోరుతూ మండల ఆశా వర్కర్లు మంగళవారము గంగులపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. గతంలో నిర్వహించిన వివిధ సర్వేలకు సంబంధించి రావలసిన పెండింగ్ బిల్లులు నేటి వరకు చెల్లించలేదని పలువురు ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. బిల్లులు చెల్లించకుండా మళ్లీ సర్వే చేయమంటున్నారని బిల్లులు చెల్లిస్తేనే సర్వే చేస్తామని కోరుతూ నిరసన ద్వారా వినతిపత్రాన్ని సూపర్వైజర్ సీతమ్మకు అందజేశారు. మండల ఆశా వర్కర్ల సంఘం అధ్యక్షురాలు భారతీయ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా 35 మంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

తంగళ్ళపల్లి,డిసెంబర్ 3,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలని,చిన్న లింగాపూర్,వీర్లపల్లి గ్రామాలలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక నాయకులు అందజేశారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు టోనీ కి లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరినేని రాము,చోటు,జలంధర్ రెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ మంద నారాయణ, మధు,పిట్ల పర్శరాములు,రేగుల కనుకరాజు,శ్రీరాం నరేష్,మాజీ వార్డు సభ్యులు గోరింటల మాధవి రాజమల్లు, దూస మహేందర్, గాలి వీరేశం,గంగు మహేష్,రాజిరెడ్డి,సంతోష్,కనకయ్య లు తదితరులు పాల్గొన్నారు..

## ఆరోగ్య తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- 108 అంబులెన్స్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్**

కోనరావుపేట, ప్రభాతవార్త.

ఆరోగ్య తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలానికి నూతనంగా మంజూరైన 108 వాహనాన్ని మంగళవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో దురదృష్టవశాత్తు ఏవైనా సంఘటనల్లో బాధ్యులైన క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించేందుకు గతంలో ప్రజలు పడ్డ ఇబ్బందులను గమనించి, ప్రమాదాల్లో గాయపడ్డ ప్రజల ప్రాణాలు కోల్పోవద్దనే ఉద్దేశ్యంతో అత్యవసర సమయంలో ఆసుపత్రికి తరలించే మరో సంజీవని 108 సేవలను మండల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని 108 సేవలను అందించేందుకు అంబులెన్స్ ను కేటాయించి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఎఎంసి చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా, కాంగ్రెస్ జిల్లా నాయకులు గోపాల్, గొట్టె రుక్మిణి, మాజీ ఎంపిటిసి నరసింహ చారి, నందు గౌడ్, రవీందర్ రెడ్డి, సదానందం, శ్రీనివాస్, మానక సత్యం తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

చందుర్తి డిసెంబర్ 3 ప్రభాత వార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి, వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన దర్శనాల రామస్వామి, భూక్యా ప్రవీణ్, అజ్మీర తిరుపతి అనే ముగ్గురు వ్యక్తులు గ్లామర్ ద్విచక్ర వాహనం టీఎస్ 09 ఏడీ 3108 పై వేములవాడ నుండి గర్జనపల్లి కి వెళ్తుండగా వేములవాడకు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి, ఇందులో రామస్వామి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది, ప్రమాదం జరిగిన వెంటనే గ్రామస్తులు 108 సమాచారం ఇవ్వడంతో గాయపడ్డ వారిని అంబులెన్స్ లో వేములవాడ ఆస్పత్రికి తరలించారు, ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు ఆపకుండా పరార్ అయింది.108పైలెట్ బాబు, ఏఎంటీ గణేష్ క్షతగాత్రులకు వైద్య సేవలు అందించారు.

## ఆదర్శప్రాయుడు డాక్టర్. బాబు రాజేంద్రప్రసాద్..

### మానకొండూర్ ఏమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ

*మానకొండూర్, ప్రభాతవార్త :*

ఆదర్శ ప్రాయుడు డాక్టర్. బాబు రాజేంద్రసాద్ అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం డాక్టర్. బాబు రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఎమ్మెల్యే కవ్వంపల్లి నివాళులర్పిస్తూ పత్రికా ప్రకటన జారీ చేశారు. స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీతో కలిసి నడిచిన ఏకైక వ్యక్తి రాజేంద్రప్రసాద్ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అటు స్వాతంత్ర్య పోరాటానికి, ఇటు ఆధునిక భారత నిర్మాణానికి వారధిగా డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ నిలిచారన్నారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్ గాంధేయవాదే కాకుండా గొప్ప మానవతావాది కూడా అని అభివర్ణించారు. అతి సామాన్య కుటుంబం



నుంచి వచ్చిన బాబూ రాజేంద్ర ప్రసాద్ రెండు పర్యాయాలు రాష్ట్రపతిగా ఎన్నికవడం అత్యంత అరుదైన విషయమన్నారు. రాజేంద్ర ప్రసాద్ గొప్ప మేధావి అని, ఆయన మేధస్సు, ఆదర్శవంతమైన జీవితం ఎందరినో ప్రభావితులను చేశాయని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. ఆ మహనీయుని నిరాడంబరత, నిబద్ధత మ్యాంక్ ఆదర్శం కావాలని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ బాబూ రాజేంద్ర ప్రసాద్ అందించిన సహకారం ప్రశంసనీయమైనదని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వాగేశ్వరీ లో " ఓల్టీ పై 224 "నేషనల్ లెవెల్ సింపోసియం.......

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

మండల కేంద్రం లోని రామకృష్ణకాలనీ లో గల వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఈ ఈ ఈ పవర్ క్లబ్ ఆధ్వర్యంలో ఓల్టీ పై 224 పేరు తో డిసెంబర్ 4ను2డి 5 వరకు నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపో సియం నిర్వకహిస్తున్నట్లు వాగేశ్వరి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లా లోని కళాశాల ను2డి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమం ను విజయవంతం చేయాలని ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందులో బాగంగా టెక్నికల్ ఈవెంట్స్, నాన్ టెక్నికల్ ఈవెంట్స్, కల్చరల్ అక్టివిటీస్ వివిధ రకాల డాన్స్ తో పాటుగా ప్లాష్ మాబ్ నిర్వహిస్తున్నట్లు, విజేతలకు బహుమతులు అందజెస్తామని తెలిపారు.

## అంధుల,బధిరుల పాఠశాల విద్యార్థులకు షూ పంపిణీ

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని రేకుర్తిలోని ప్రభుత్వ అంధుల, బధిర ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి షూ, సాక్సులు అందజేశారు. మంగళవారం రేకుర్తిలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు ఏమైనా అవసరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పాఠశాలకు ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలంటే కల్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా అంధ, బధిర విద్యార్థులు ఆలపించిన గేయాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, అంధుల ఆశ్రమ పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద, బధిరుల పాఠశాల ప్రిన్సిపాల్ కమల పాల్గొన్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు తప్పవు ఎస్సై బండి రాజేష్

*చిగురుమామిడి, ప్రభాత వా*

రామంచ గ్రామ శివారులోని మోయతుమ్మెద వాగు వద్ద మంగళవారం రోజున ఎస్సై బండి రాజేష్ తన సిబ్బంది తో కలిసి పర్యవేక్షణ చేపట్టారు. ఈ పర్యవేక్షణ లో భాగంగా ఇసుక రవాణాకు సంబంధించిన 90 ట్రాక్టర్లను పరిశీలించారు. వీటిలో గవర్నమెంట్ అనుమతులు డాక్యుమెంట్లు లేని రెండు ట్రాక్టర్లను గుర్తించారు. ఆ ట్రాక్టర్లలో ఒకటి తి౩27తితీ7419, రెండవది తి౩15తిగ6796 గా గుర్తించబడినవి. ఈ ట్రాక్టర్లను పోలీసులు స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ యజమానులైన కుమారస్వామి, నరేష్ ల పై కేసు నమోదు చేశారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేసినా, ఎక్కడైనా డంపులు పోసిన సమాచారం ఏదైనా ఉంటే పోలీసులకు నేరుగా సమాచారం అందించాలని ఎస్సై రాజేష్ కోరుతున్నారు.

## విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే

*కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాత వార్త:*

ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా కరీంనగర్ నగరపాలక ఆధ్వర్యంలో మంగళవారం అర్బన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుంచి భగత్ నగర్ చౌరస్తా మీదుగా సర్కస్ గ్రౌండ్ వరకు సాగిన 2కే రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి మున్సిపల్ కమిషనర్ చాహత్ భాజ్ పాయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే నిర్వహించామన్నారు. పట్టణాన్ని శుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు. నగరపాలిక కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కళాకారులు కళాజాత నిర్వహించారు. మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.




## ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

*శంకరపట్నం ప్రభాతవార్త*



శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామ భవిత సెంటర్లో మంగళవారం ప్రపంచ దివ్యంగుల దినోత్సవం ఘనంగా ఎంఈఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు పరుగు పందెం, డ్రాయింగ్ కుర్చీ, ఆసనం వంటి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన దివ్యాంగుల విద్యార్థులకు ఎంఈఓ లక్ష్మీనారాయణ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్, హెచ్ఎం సుభాష్, ఐ ఆర్పి నరేందర్, ఫాతిమా, హెచ్ఎం సుజాత, సిఆర్పి కొమురయ్య పాల్గొన్నారు.

## రైతుల ధాన్యం కొనుగోల్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫెయిల్ సీతారాంపూర్ లో సన్న వడ్లు కొనుగోలు చేయకపోవడంపై బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి ధ్వజం

*చిగురుమామిడి, ప్రభాత వార్త*

ప్రజా సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏం సాధించిందో కానీ సంబరాలు చేసుకోవడం మాత్రం విడ్డురంగా ఉన్నదని, రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య మంగళవారం రోజున ఆరోపించారు. వీరు మాట్లాడుతూ చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామంలో మాజీ జడ్పీటీసి ఏలేటి రాజిరెడ్డి తన 12 ఎకరాల్లో సాగుచేసిన సన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. సన్న వడ్లు 43కిలోల మూడు వందల గ్రాముల తూకం వేస్తామని లేకుంటే తూకం వేసే ప్రసక్తే లేదని సింగిల్ విండో సిబ్బంది వెను దిరిగి వెళ్లిపోయారని బాధిత రైతు రాజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 43కిలోలు తూకం వేయాలని బాధిత రైతు వేడుకొన్న వినకుండా వెళ్లిపోయారని చెప్పారు. కిలో మూడు వందల గ్రాములు ఎక్కువ జోకితే తాను లక్ష రూపాయలు వరకు నష్టపోయే అవకాశం ఉందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి అని, రైతులకు రైతు భరోసా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతూ రైతుల ఉసురు పోసుకుంటుందని అంజయ్య ఆరోపించారు. కేంద్రం నిర్వాహకులు వెంటనే స్పందించి బాధిత రైతు సన్న వడ్లను తూకం వేయించాలని అంజయ్య కోరుతున్నారు. లేదంటే రైతుల పక్షాన బీ ఆర్ ఎస్ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మహంకాళి కొమురయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.



## శాలువాతో సన్మానించిన మిత్రులు

*శంకరపట్నం ప్రభాతవా*



మండల కేంద్రంలోని తాడికల్ గ్రామానికి చెందిన కొరిమి సంతోష్ కుమార్ ఇటీవల రాష్ట్ర ట్యాగ్ ఆఫ్ వార్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా తోటి మండల విలేకరులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జక్కోజు రమేష్ బుర్ర సత్యనారాయణ బూర్ల వెంకటేష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక అవసరాలు గల పిల్లలు దైవంతో సమానం

### మండల విద్యాధికారి వి పావని

*చిగురుమామిడి, ప్రభాత వార్త*

ప్రత్యేక అవసరాలు గల పిల్లలు దైవంతో సమానమని మండల విద్యాధికారి వి పావని అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రోజున భవిత కేంద్రంలో ప్రపంచ ప్రత్యేక అవసరాలు గల పిల్లల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రత్యేక అవసరాల పిల్లలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలని తల్లిదండ్రులకు సూచించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక అవసరాలు పిల్లలకు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ముందుగా విద్యార్థులకు పాటల పోటీలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు రబియా బస్రి, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ లావణ్య, ఐఈఆర్పీ తిరుపతి, ఫిజియోథెరపీ డాక్టర్ స్వప్న, సిఆర్పీ ఆంజనేయులు, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# సంకల్పం ముందు వైకల్యం చిన్నబోవాలి  కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,ప్రభాత వార్త**

:దివ్యాంగులు వారిలోని దివ్యశక్తిని మేల్కొలిపి ఆత్మవిశ్వాసం, పట్టుదలతో రాణించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అవకాశాలను సద్వినియోగం చేసుకొని సంకల్పంతో కృషి చేస్తే.. వైకల్యం చిన్నబోయి ఫలితం దానంతట అదే వస్తుందన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ, డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ పదవిలో ఉన్నా,ఏ హోదాలో ఉన్న దివ్యాంగుల పట్ల సానుభూతి చూపాలని కోరారు. ఎదుటివారు ఆదర్శంగా తీసుకునేలా దివ్యాంగులు తయారు కావాలన్నారు. దివ్యాంగుల కోసం మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసిన భవిత విద్యా వనరుల కేంద్రాన్ని నెలకు ఒకసారి సందర్శించాలని అధికారులు , ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. అక్కడి పిల్లలకు పాఠాలు చెబుతున్న ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివన్నారు. దివ్యాంగుల కోసం అదనపు కలెక్టర్ గ్రంథాలయం ఏర్పాటు చేశారని,సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేటు రంగాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యం ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనంతరం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాం గులకు ఆత్మవిశ్వాసం ఎక్కువగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందించే ఇళ్లలో దివ్యాంగులకు ప్రాధాన్యమిస్తామన్నారు. సమస్యలుంటే సుడా కార్యాలయంలో సంప్రది ంచాలని దివ్యాంగులకు సూచించారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుం టుందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమను సంప్రదిస్తే పరిష్కరిస్తామన్నారు. దివ్యాంగురాలైన అధ్యాకురాలు మహంకాళి సుగుణ రాసిన బుక్ ను ఆవిష్కరించారు. అనంతరం దివ్యాంగులకు మద్దతుగా సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న 35 మంది దివ్యాంగులైన కూలీలను డీఆర్డీవో శ్రీధర్ సన్మానించారు. కార్యక్రమంలో డీఎంహెచ్వో వెంకటరమణ, సీ డబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఇన్చార్జి డీడబ్ల్యూవో సబిత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







## చొప్పదండి నియోజకవర్గ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలిఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

చొప్పదండి పట్టణం సహా నియోజకవర్గంలోని వివిధ రకాల అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంబంధిత అధికారులను ఆదేశించారు.కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమృత్ పథకం ద్వారా చొప్పదండి నియోజ కవర్గంలో నిర్మించనున్న వాటర్ ట్యాంకుల కోసం స్థలం చూపాలని కోరారు. డి.ఎం.ఎఫ్.టి నిధులను మంజూరు చేయించాలన్నారు. చొప్పదండి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయించాలని, కొత్తగా మంజూరైన పనులను ప్రారంభించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను పరిశీలించి పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులు అందరూ సమన్వయంతో పని చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ భూమ్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ విజయలక్ష్మి సాంబయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, కౌన్సిలర్లు కొట్టే అశోక్, పెరుమాండ్ల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు.. హాజరైన తొగుట పీఠాదిపతి.

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల శ్రీ సీతారామాంజనేయ సహిత గంగాభవాని శంకర దేవాలయంలో ఆలయం లో ప్రధాన అర్చకులు ఉరుమడ్ల కిరణ్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గురుమదనానంద సరస్వతి తొగుట పీఠాధిశ్వరులు శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారు హాజరై భక్తులను, వ్రతం చేసుకునే జంటలను ఆశీర్వదించారు. పాపాలు చేయవద్దని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని.. గౌరవించాలని సూచించారు. నిత్యం దైవాన్ని ఆరాధించాలని, దైవమే భక్తులకు కావలసింది అందజేస్తారని వివరిస్తూ సనాతన ధర్మ విశిష్టతను తెలిపారు. అనంతరం ఫల, పుష్ప,తీర్థ, ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న దంపతులకు బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరచారి దంపతులు నూతన వస్త్రాలను బహుకరించారు. సనాతన ధర్మాన్ని పాటించాలని,సమాజం భాగుండాలని కోరుతూ పూజలు ఎక్కువగా చేయాలని భక్తులను కోరారు. అనంతరం అన్నావితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, భక్తులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.






## ఘనంగా శ్రీకాంత్ చారి వర్ధంతి

**శంకరపట్నం ప్రభాతవార్త**

తెలంగాణ మలిదశ తొలి ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతచారి 15వ వర్ధంతి మంగళవారం శంకరపట్నం మండల కేంద్రంలో మండల విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం అధ్యక్షులు తాటికొండ సదానందచారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శ్రీకాంతాచారికీ ఘనంగాని వాళులు అర్పించారు అధ్యక్షుడు మాట్లాడుతూ విశ్వకర్మ ముద్దుబిడ్డ తొలి అమరుడు శ్రీకాంత చారి విగ్రహాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణ ఉప వృత్తులు స్వర్ణకార కమ్మరం వడ్రంగం, శిల్పి, కంచర పేర్లను కులాలుగా పరిగ నించకుండా పంచ వృత్తుల వారిని విశ్వబ్రాహ్మణ కులస్తులుగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి సర్వేలో గుర్తించాలని హైకోర్టు తీర్పునివ్వడం జరిగింది తెలంగాణ ప్రభుత్వం సర్వే ఫార్మేట్ లో విశ్వబ్రాహ్మణ కులస్తులుగా పరిగణలోనికి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగం ఉపాధ్యక్షులు నర్సింగోజు కృష్ణ ప్రచార కార్యదర్శి కస్తూరి రమేష్ చారి నాయకులు ఓదెల దేవరాజు నర్సింగోజు రవీంద్రచారి పంచకోటి రాజుచారి లింగమూర్తి శ్రీనివాస్ ఊకంటి రవీంద్రచారి బాబన్న పెద్ద పేట రాజు చారి అలాగే ఉద్యమకారుల జిల్లా పోరం అధికార ప్రతినిధి రాసమల్ల శ్రీనివాస్. రజక సంఘం మండల అధ్యక్షులు తాడిచెర్ల తిరుపతి చెరుకు సుధాకర్ ఆఫ్జల్ రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ అధ్యాపకురాలికి డాక్టరేట్

**కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:**

కరీంనగర్ అల్ఫోర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాథమెటికల్ సైన్సెస్ లో ప్రిన్సిపాల్ విధులు నిర్వహిస్తున్న బాలసాని శ్రీనిత, గణితశాస్త్ర విభాగములో కంప్యూటేషనల్ ట్రీట్మెంట్, డైనమిక్స్ ఆఫ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ ఇన్ మైక్రోపోలార్ ఫ్లూయిడ్ ఫ్లో అనే అంశంపై ఆచార్య సుందర్రాం, ఎండీ. శంషోద్దీన్ల పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించారు. అందులో డాక్టరేట్ ను చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారిణి సాత్వికరెడ్డి అందజేసారు. దీనిని పురస్కరించుకొని అల్ఫోర్స్ అభినందన సభ ఏర్పాటు చేశారు. శ్రీనిత అల్ఫోర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాథమెటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ విధులు నిర్వహిస్తూ డాక్టరేట్ సాధించడం పట్ల, అల్ఫోర్స్ అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు..వారు ఇంక జీవితంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాననీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజల కోసం రూపొందిస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలను వినియోగించుకోవాలి

### -- ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్

*హుజురాబాద్, ప్రభాత వార్త:*



ప్రజల కోసం ప్రభుత్వం రూపొందిస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలను లబ్ధిదారులు వినియోగించుకోవాలని ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం జరిగింది. మున్సిపల్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పారిశుద్ధ్య నిర్వహణ, మెప్మా విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన పారిశుద్ధ్య కార్మికులను, మెప్మా ఆర్పీలను ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, పురపాలక సంఘ చైర్ పర్సన్ గందె రాధిక లు సన్మానించారు. మెప్మా విభాగంలోని 10 సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు, పట్టణంలోని 42 మంది వీధి వ్యాపారులకు 1.54 కోట్ల రూపాయల రుణాల చెక్కులను పంపిణీ చేశారు. మెప్మా గ్రూపు సభ్యులు ఏర్పాటు చేసిన బొటిక్, తెలంగాణ పిండి వంటల స్టాళ్లను ట్రైనీ కలెక్టర్ తో పాటు ఆర్డీవో రమేష్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, తహశీల్దార్ కనకయ్య, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు లు పరిశీలించి అభినందించారు. పారిశుద్ధ్య సిబ్బందికి ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజన వార్షిక భీమాల చెల్లింపుల కొరకు 68,400 రూపాయలను చైర్ పర్సన్ రాధిక చెక్కులను అందజేశారు. కార్యాలయ ఆవరణలో మున్సిపల్ కార్మికులకు వైద్య శిబిరం నిర్వహించి అనేక పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, హుజురాబాద్ ఆర్డీవో ఎస్. రమేష్ బాబు, కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య, తహశీల్దార్ కె. కనకయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జరీనా, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ జి. సాంబ రాజు, టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ అశ్విని గాంధీ, ఇంచార్జీ సానిటరీ ఇన్స్పెక్టర్ కిషన్ రావు, సీనియర్ సహాయకులు రషీద్, కార్యాలయ సిబ్బంది, సానిటరీ జవాన్లు, పారిశుద్ధ్య సిబ్బంది, మెప్మా సిఎల్ఆర్పీ లు, ఎస్.హెచ్.జి ఆర్పీ లు, గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## కమలాపూర్ తహశీల్దార్ కార్యాలయం నందు ఇసుక వేలం పాట

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలంలో అక్రమ ఇసుక తరలింపు నిర్వహించిన సందర్భంగా పోలీసులు కమలాపూర్ స్టేషన్ వద్ద ఇసుకను సీజ్ చేశారు. ఆ ఇసుకను వేలం వేయడం జరుగుతుందని తహశీల్దార్ సురేష్ తెలిపారు. ఈనెల 9న ఉదయం 11 గంటలకు కమలాపూర్ తహశీల్దార్ కార్యాలయం నందు వేలం పాట నిర్వహించబడునని వారు తెలిపారు. ఇట్టి వేలం పాటకు, వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గల వ్యక్తులు రూ. 10,000 (రూపాయల పది వేలు) డిపాజిట్ చెల్లించాలని, వేలంలో పాల్గొని వేలం దక్కని వ్యక్తులకు వారి డిపాజిట్ రుసుము తిరిగి చెల్లించబడుతుందని, వేలం దక్కిన వ్యక్తులు వేలం ముగిసిన 2 రోజులలో నిర్దేశిత రుసుమును చెల్లించాలనే షరతులు కలవని తహశీల్దార్ సురేష్ ప్రకటన ద్వారా తెలిపారు

# జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కరీంనగర్ సిపి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసి, వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలని అన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి అని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని అన్నారు. ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ వసుంధర యాదవ్, జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ రవి, ఎస్సై ఆరోగ్యం, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కమలాపూర్ లో సిఎం కప్ టోర్నమెంట్

*కమలాపూర్, ప్రభాత వార్త:*




కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు అధ్యక్షతన మండల, గ్రామ స్థాయిలో సిఎం కప్ నిర్వహణ గురించి ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు, యువతి, యువకులు ఈ సిఎం కప్ లో పెద్ద ఎత్తున పాల్గొనాల్సిందిగా కోరుతూ, క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. ఈ సమావేశంలో కమలాపూర్ తహశీల్దార్ సురేష్, ఎంపీఓ రవి, సిఐ హరికృష్ణ, ఎంఈఓ రామ్ కిషన్ రాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ టోర్నీ ప్రాముఖ్యతను తెలియజేస్తూ పాల్గొనడాన్ని ప్రోత్సహించారు.

# పాడే మోసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



ఉమ్మడి జమ్మికుంట మండల మాజీ ఎంపిపి, విద్యోదయ విద్యాసంస్థల అధినేత ఏబూషి రామస్వామి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన అంతిమయాత్రలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని పాడే మోశారు. ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రామస్వామి ప్రజాసేవలో అంచలంచలుగా ఎదిగి ప్రజలకు సేవ చేసిన గొప్ప వ్యక్తి అని, ఆయన మృతి సమాజానికి తీరని లోటు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర రావు, బిఆర్ఎస్ నాయకులు పొన్నేని సత్యనారాయణ రావు, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిపి రామస్వామి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్...

ఉమ్మడి జమ్మికుంట మండల మాజీ ఎంపిపి, విద్యోదయ విద్యాసంస్థల అధినేత ఏభూషి రామస్వామి సోమవారం అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజకీయాల్లో, విద్యా సంస్థల్లో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ ప్రాంత పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ముందుండే వారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య, దేశిని కోటి, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, సుంకరి రమేష్, పూదరి శివకుమార్ గౌడ్, పొనగంటి రాము, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ విద్యార్థిని

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*




త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ పాఠశాల విద్యార్థిని బొద్దు మహా లక్ష్మి ఎంపికైంది. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన 52వ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయి జూనియర్ విభాగంలో మొదటి బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ తెలిపారు. హుజూరాబాద్ విద్యార్థిని మహా లక్ష్మి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల హుజూరాబాద్ ఎంఈఓ భూపతి శ్రీనివాస్, కరస్పాండెంట్ కోటేశ్వర్ యాదవ్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, గైడ్ టీచర్ మృత్యుంజయులు మహా లక్ష్మిని అభినందించారు.

# మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణం పరిశుభ్రంగా ఉంటుంది

### మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్

*జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:*



మున్సిపల్ కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే పట్టణం పరిశుభ్రంగా ఉంటుందని కరీంనగర్ మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ అన్నారు. ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో జమ్మికుంట, వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు సంబంధించిన వైద్యులతో పాటు ఐఎంఏ వైద్యులు పాల్గొని మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ మున్సిపల్ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ఆరోగ్యవంతంగా ఉంటేనే పట్టణము పరిశుభ్రంగా ఉంటుందని, ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవడంతో పాటు అవసరమైన మందులను వాడాలని సూచించారు. అనంతరం ఉచిత వైద్య శిబిరానికి హాజరైన డాక్టర్లను మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్ శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు.

# చిరు వ్యాపారులకు అండగా బిఆర్ఎస్

**- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**- గోదావరిఖని, ఎన్టీపీసీ బజార్ బంద్ సక్సెస్**

గోదావరిఖని, ప్రభాతవార్త.
కూల్చి వేతకు గురైన దుకాణ సముదాయాలకు సంబంధించిన చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని, వారికి ప్రత్యామ్నాయ మార్గం చూపాలని, నష్టపరిహారం చెల్లించాలని, వారికి న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని, ఎన్టీపీసీ ఏరియాలలో కూల్చివేతకు గురైన దుకాణ సముదాయాలకు సంబంధించిన చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని, ఎన్టీపీసీ బజార్ బంద్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఏరియాల్లో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బిఆర్ఎస్ నాయకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. వ్యాపారులు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారని తెలిపారు. అనంతరం మాట్లాడుతూ రామగుండంలో నిర్బంధ పాలన కొనసాగుతుందని, ప్రజలు భయాందోళనలో బతుకుతున్నారని, అభివృద్ధి, సుందరీకరణ పేరుతో 50 ఏళ్లుగా ఉంటున్న చిరు వ్యాపారుల దుకాణాలు నిరంకుశంగా కూల్చివేస్తున్నారని అన్నారు. చిరు వ్యాపారులకు న్యాయం చేసేలా దాకా వారి పక్షాన పోరాడుతామని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సంవత్సర



కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో చెప్పి విజయోత్సవాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణదాసు మారుతి, అచ్చ వేణు, చల్ల రవీందర్ రెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, నట్టు శ్రీనివాస్, బొబ్బిలి సతీష్, అర్గనపల్లి శ్రీనివాస్, జక్కుల తిరుపతి, కుడుదుల శ్రీనివాస్, జడ్సన్, సారయ్య, కోడి రామకృష్ణ, వెంకన్న, ఆవునూరి వెంకటేష్ తదితరులున్నారు.

## సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన జిఎం సేఫ్టీ కార్పొరేట్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2ను జిఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్, జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ కెహెచ్ఎన్ గుప్తా కలిసి సందర్శించారు. ముందుగా ఆర్జీ 2 జిఎం బి.వెంకటయ్య, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆర్జీ 2 ఏరియాలో ఉత్పత్తి, ఉత్పాదకత సాధనకు, రక్షణ పరమైన చర్యలపై చర్చించారు. అనంతరం ఓసిపి 3 ఉత్పత్తికి తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై ఓసిపి 3 వ్యూపాయింట్ ద్వారా పని స్థలాలను పరిశీలించారు. బొగ్గు ఉత్పత్తి అవసరాల దృష్ట్యా రవాణాకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా చూడాలని, రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిఎం సేఫ్టీ కార్పొరేట్ చింతల శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం ఎం.రాముడు, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఇ మురళీకృష్ణ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, ఓసిపి 3 గని మేనేజర్ భారత్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

## యూత్ డిక్లరేషన్ హామీని ముఖ్యమంత్రి అమలుపై ప్రకటించాలి

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.
నేడు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరుగనున్న సిఎం బహిరంగ సభలో కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ యూత్ డిక్లరేషన్ అమలుపై ప్రకటన చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం గోదావరిఖనిలోని డివైఎఫ్ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సరూర్ నగర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రియాంక గాంధీ సమక్షంలో యూత్ డిక్లరేషన్ ప్రకటించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావస్తున్న ఇప్పటి వరకు కూడా పూర్తి స్థాయిలో తెలంగాణ నిరుద్యోగులకు, విద్యార్థులకు ఇచ్చిన యూత్ డిక్లరేషన్ హామీలు ఏవీ అమలు కాలేదని అన్నారు. ఇప్పటికైనా నేడు పెద్దపల్లిలో జరిగే యువశక్తి మహాసభలో సిఎం రేవంత్ రెడ్డి యూత్ డిక్లరేషన్ హామీ అమలుపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చంద్రగిరి కృష్ణకుమార్, ఉపాధ్యక్షులు గుండబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులున్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి, విజ్జన్నఫోటోలకు పాలాభిషేకం

ప్రభాతవార్త ఎలిగేడు:
ప్రజా సమస్యలు తెలుసు కోవడానికి చేపట్టిన పాద యాత్రలో భాగంగా ఎలిగేడులో నిర్వహించిన పాద యాత్రలో ఎలిగేడు మండల ప్రజల చిరకాల కోరిక అయిన పోలీస్ స్టేషన్ మంజూరు చేపిస్తానన్న



హామీని నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి పోలీస్ స్టేషన్ మంజూరు చేయించిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి స్వీట్లును పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుగ్యాల సంతోష్ రావు మాజీ సర్పంచులు వెంకటేశ్వరరావు కొండ తిరుపతి గౌడ్ మండిగ రాజనర్సయ్య కొండయ్య దేవరాజ్ మాజీ సింగిల్ విండో చైర్మన్ నరహరి సుధాకర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ ఏలేటి వెంకట్ రెడ్డి నాయకులు పుల్లారావు బూర్ల సత్యం ముత్యాలు రంగు శ్రీనివాస్ రామచంద్రరావు సత్యనారాయణ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 పరిధి జిఎం కాలనీలోని గోదావరి కళా ప్రాంగణంలో మంగళవారం వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులైన పిల్లలతో గడపటం ఎంతో ఆనందంగా ఉందని, కార్యక్రమం నిర్వహించుకోవటం ద్వారా దివ్యాంగులైన పిల్లలలో ఉత్సాహాన్ని నింపడానికి, ప్రతిభా పాటవాలు మెరుగు పరిచేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. వారితో ఆటల పోటీలు, పాటల పోటీల ద్వారా వారిలో ఆత్మస్థైరం నింపిన వాళ్లం అవుతామని తెలిపారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మనో చైతన్య నిర్వహకులు డి.కృష్ణకుమార్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం, అధికారుల సంఘం ప్రతినిధిక్రాంతి, వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ కార్యదర్శి బంగారు సారంగపాణి, సేవా సెక్రటరీ శిరీష చంద్రశేఖర్, లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మి, మనో చైతన్య విద్యార్థులు, శిక్షకులున్నారు.

## క్రెడిట్ డెలివరీ వ్యవస్థను బలోపేతం చేయడానికే గ్యారెంటీ స్కీం

గోదావరిఖని, ప్రభాతవార్త.
ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన నిరుద్యోగులు ఏదైనా పరిశ్రమను స్థాపించాలనుకునే నిరుద్యోగులకు బ్యాంక్ రుణం పొందే సమయంలో బ్యాంక్ వారు అడిగేటువంటి గ్యారెంటీ ఇవ్వలేని పరిస్థితిలో ఉన్న వారికి క్రెడిట్ డెలివరీ వ్యవస్థను బలోపేతం చేయడానికే క్రెడిట్ గ్యారెంటీ స్కీం (సిజిటిఎంఎస్ఇ)ను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని స్కీమ్ ముంబై సెంట్రల్ బ్రాంచ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎంఎస్ఆర్‌కె మూర్తి తెలిపారు. మంగళవారం గోదావరిఖనిలోని రెడ్డి పంక్షన్ హాల్‌లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డెపల్లి రాంచందర్ సలహా మేరకు సిజిటిఎంఎస్ఇ, ఎంఎస్ఎంఇపై ఎస్సీ, ఎస్టీలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

# పెద్దపల్లి వార్త

## కృష్ణవేణిలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్

గోదావరిఖని, ప్రభాతవార్త.



విద్యార్థుల జ్ఞాన విజ్ఞాన మేళాను పురస్కరించుకొని గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి పాఠశాలలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ మంగళవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, లీడ్ ఇన్‌ఛార్జి ఐశ్వర్య హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించిన ప్రయోగాలను పరిశీలించి, వాటి వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థుల్లోని సృజనాత్మకతనువెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహద పడుతాయని అన్నారు. నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలని అన్నారు. పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పెద్దపల్లి బైపాస్ నిర్మాణానికి జీవో జారీ

**- నిర్మాణానికి 82లక్షల నిధులు మంజూరు**

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:
పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రధాన సమస్య అయిన ట్రాఫిక్ నియంత్రణకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక సహకారంతో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రత్యేక చొరవతో జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి ప్రాంతానికి బైపాస్ రోడ్డు కు జీవో నంబర్ 912 తో 82 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంగళవారం మంజూరు చేసింది. బైపాస్ రోడ్డు నిర్మాణంతో పెద్దపల్లి ప్రాంతానికి ట్రాఫిక్ సమస్య తీరనుంది. నిన్న ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, నేడు బైపాస్ రోడ్డు మంజూరు కావడం శుభసూచకంగా పెద్దపల్లి ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. సందర్భంగా మంత్రికి, ఎమ్మెల్యేలకు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం పర్యటనను అడ్డుకుంటాం

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



ధర్మ సమాజ్ పార్టీ పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు జరగబోయే సీఎం పర్యటనను అడ్డుకుంటామని కనకం గణేష్ అన్నారు . జిల్లా కేంద్రంలో బస్టాండ్ ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహార దీక్ష చేశారు. కనకం గణేష్ మహారాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉచిత, విద్య, వైద్యం ఉపాధి, భూమి, ఇల్లు 5 డిమాండ్లను ప్రవేశపెట్టాలని కోరుతూ పెద్ద పల్లి జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించడం జరిగిందని , ధర్నా కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ నుండి ఎలాంటి స్పందన రానిచో రాష్ట్రవ్యాప్తంగా ధర్మ సమాజ్ పార్టీ డి.ఎస్.పి ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ చేపట్టి రానున్న రోజుల్లో రిలే నిరాహార దీక్షలు , ఆమరణ నిరాహార దీక్షలు చేపట్టి ప్రభుత్వం మెడలు వంచి ఈ రాష్ట్రంలో, జిల్లా లో ఉన్నటువంటి పేద బడుగు బలహీన వర్గాల అయినటువంటి బీసీ ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్య , వైద్యం ఉపాధి, భూమి, ఇల్లు ఈ 5 డిమాండ్లు ప్రభుత్వం నుండి వచ్చేంతవరకు ధర్మ సమాజ్ పార్టీ ధర్మ యుద్ధం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆవునూరి సతీష్ , మాతంగి రేవంత్, కృదసి రమేష్ , కుక్క అవినాష్, ఆషాడం ముఖేష్, గుడ్డు నాగేష్, విక్రమ్ మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

చొప్పదండి వార్త



# చొప్పదండి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదమే ఎమ్మెల్యే పదవి


### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**ప్రభాతవార్త గంగాధర చొప్పదండి** నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతోనే తోనేఎమ్మెల్యేగా విజయం సాధించానని చొప్పదండిశాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. ఈ మేరకు ఆయన ఎమ్మెల్యేగా గెలిచి ఒక సంవత్సరకాలం పూర్తి అయిన సందర్భంగా గంగాధర మండల పరిధిలోని మధుర నగర్ లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి నీట పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి పలు సమస్యలు తీసుకొని వెళ్లగా పోటీల నిర్మాణానికి అధికారులు అనుమతిచ్చారని తెలిపారు ప్రస్తుతం వాటి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు వరద కాలువపై పోటీల నిర్మాణం పూర్తి అయితే నియోజకవర్గంలోని 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను అతి త్వరలో ప్రారంభిస్తామని అన్నారు గత పాలకులు రామడుగు బ్రిడ్జిని అసంపూర్తిగా వదిలి వేయడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారని అన్నారు పూర్తి చేయించాలని తెలిపారు పార్టీలకతీతంగా అభివృద్ధికి ముందుకు వెళుతున్నానని తెలిపారు కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధులతో మల్యాల నుండి కాచారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశానని తెలిపారు ఆర్నకొండ నుండి మల్యాల వరకు చిట్యాలపల్లి కోట్ల నరసింహులపల్లి ముప్పిడి నరసయ్య పల్లి కృష్ణాపూర్ కోనాపూర్ మల్యాల గుడి పేట వరకు పనులు పూర్తి చేశామన్నారు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను క్లుప్తంగా ఆయన వివరించారుఈ కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, చొప్పదండి,రామడుగు, బోయినపల్లి, మార్కెట్ కమిటీ చైర్మన్లు కొత్తూరి మహేష్,బొమ్మరవేణి తిరుమల, బోయిని ఎల్లేష్ యాదవ్, చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ కొట్టె అశోక్ ,ఐదు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,పురుమల్ల మనోహర్, చిలువేరి నారాయణ, దొంగ ఆనంద రెడ్డి, వన్నెల రమణారెడ్డి, పుల్కం నరసయ్య, బండపల్లి యాదగిరి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సత్తు కనకయ్య, రామిడి రాజిరెడ్డి, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రుద్ర మల్లేశం, తోట మల్లారెడ్డి, దుబ్బాసి బుచ్చయ్య, తోట కరుణాకర్, వేముల భాస్కర్, తోట సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నియామకం

మల్యాల/ప్రభాతవార్త



మల్యాల మండల యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ముత్యంపేట గ్రామానికి చెందిన కొండబత్తిని అనిల్ కుమార్ ను నియమించారు, ఈ మేరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు, కార్యక్రమంలో నాయకులు దారం ఆదిరెడ్డి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేర్ల సతీష్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మారుతి పాల్గొన్నారు

# దివ్యాంగుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి

### మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు



**చొప్పదండి ప్రభాతవార్త** ప్రభుత్వం దివ్యాంగుల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు అన్నారు ఈ మేరకు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా చొప్పదండి పట్టణంలోని ప్రత్యేక అవసరాలు గల భవిత పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ప్రభుత్వం దివ్యాంగులను ఆదుకోవాలని ఉద్దేశంతోనే భవిత సెంటర్లను ప్రారంభించిందని అన్నారు ప్రత్యేక ఉపాధ్యాయ శిక్షణ పొందిన ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి వారికి విద్యను అందించే ఏర్పాట్లను చేస్తుందని అన్నారు దివ్యాంగులు తప్పనిసరిగా సదరం సర్టిఫికెట్లు కలిగి ఉంటే మంచిదని తల్లిదండ్రులకు సూచించారు ప్రతిరోజు భవిత కేంద్రానికి తమ పిల్లలను తీసుకొని వచ్చి వారిలో మార్పు వచ్చేందుకు సహకరించాలని తల్లిదండ్రులను కోరారు ఈ సందర్భంగా చొప్పదండి పట్టణానికి చెందిన గోరంటల తిరుపతి దివ్యాంగులకు తన సొంత ఖర్చులతో 20 మంది దివ్యాంగులకు 20 బ్యాగులను అందజేశారు ఈ సందర్భంగా మండల విద్యాధికారి విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు వారికి చేతన అందించడం అర్హనీయమని ఆయన సేవలను కొనియాడారు అనంతరం దివ్యాంగులకు క్రీడా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి భవిత ఉపాధ్యాయులు పెద్ది శ్రీనివాస్, కట్టెకోల పద్మ సహాయకు రాలు లత వలువురు విద్యార్థుల తల్లిదండ్రులు సీఆర్పీలు శ్రీనివాస్ సురేందర్ తదితరులుపాల్గొన్నారు దివ్యాంగపిల్లలకు సేవలందిస్తున్న ఉపాధ్యాయులు పెద్ది శ్రీనివాస్, కట్టె కోల పద్మ, నాయకురాలు లతా లను పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు

# ఎమ్మెల్యే చేతుల మీదుగా సియం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

గంగాధర,ప్రభాతవార్త చొప్పదండి



నియోజకవర్గం గంగాధర మండల కేంద్రం లోనిలీలితి క్యాంప్ కార్యాలయం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి గట్టుబోత్కూర్ గ్రామానికి చెందిన కంకణాల రాజిరెడ్డి క్రిష్ణ రెడ్డి మహారాజ్ మహేందర్ శ్రావణి బొల్లాబత్తిని లచ్చవ్వ రోమల రమేష్ రామంచ విష్ణు వీరికి సియం రిలీఫ్ ఫాండ్ చెక్కులు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లొ పురుమాళ్ళ మనోహర్ డీసీసీ జనరల్ సెక్రటరీ రోమల రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడ్డు మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొచమల్లు మహేష్ పాల్గొన్నారు

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్



**చొప్పదండి ప్రభాతవార్త** విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కరీంనగర్ రూరల్ ఎక్సైజ్ సిఐఎస్ అశోక్ కుమార్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని శ్రీపీఎం జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు నేటి యువత చెడు మార్గాన్ని అనుసరిస్తే ఉజ్వల భవిష్యత్తు దెబ్బతింటుందని అన్నారు విద్యార్థులు గంజాయి డ్రగ్స్ లాంటి దురలవాట్లకు లోను కావద్దని అవి అమ్మిన సేవించిన చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు డ్రగ్స్ తీసుకున్న వారి శరీరంలో పలు మార్పులు చోటుచేసుకుని సైకోల మారుతారని అన్నారు మహిళలు తగు జాగ్రత్తగా ఉండాలని సూచించారు ఈ మధ్యకాలంలో మహిళలే ఎక్కువగా డ్రగ్స్ సరఫరా లో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తమ ఎక్సైజ్ శాఖ దృష్టిలో ఉందని తెలిపారు తప్పు చేస్తే ఎంతటి వారినైనా చట్టము శిక్షించక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపల్ మంగతాయారు ఎక్సైజ్ ఎస్సై ఎం విజయభాస్కర్ ఎక్సైజ్ కానిస్టేబుల్ జి అనిల్ కుమార్ ఎం స్వప్న తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు

# జ్ఞాన సరస్వతి ఆలయ వార్షికోత్సవ కరపత్రం ఆవిష్కరన

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయ వార్షికోత్సవ కరపత్రాన్ని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆవిష్కరించారు. ఈ మేరకు ఈనెల 14 నుండి 16 వరకు మూడు రోజులపాటు ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు .ఆధ్యాత్మిక చింతనతో మానసిక పరివర్తన కలుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . కార్యక్రమంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు ఆలయ ప్రధాన అర్చకులు సింహాచలం జగన్మోహన్ స్వామి శ్రీ భాష్యం నవీన్ కుమార్ నిర్వాహకులు ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రం ఆనంద్ రెడ్డి ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్యాల లక్ష్మారెడ్డి ట్రస్మా ప్రధాన కార్యదర్శి తిప్పర్తి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు తమ్ముడి కనకరాజు కరస్పాండెంట్లు కునమల్ల దేవానంద్ కడారి రవికుమార్ నాగోతు వినోద్ కుమార్ నాగరాజు కొండ గంగయ్య కూర్మాచలం రత్నాకర్ ఒడ్నాల స్వప్న మేడి శంభు య్య తదితరులు పాల్గొన్నారు.

# క్రమ శిక్షణ లేకుంటే జీవితం వృధా



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలం తనుగుల ఉన్నత పాఠశాలలో విద్యార్థు లకు క్రమ శిక్షణ, చదువుతో పాటు,పలు అంశాలపై పాఠశాల విద్యార్థులకు అవగా హన కల్పిం చారు. విద్య కంటే క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని తల్లితండ్రులు, గురువులు, పెద్దల పట్ల గౌరవాన్ని అనుసరించాలని, విద్యార్థి ఉన్నత స్థాయికి చేరు కోవాలంటే చదువుతో పాటు క్రమశిక్షణ చాలా ముఖ్యం అని అన్నారు. చదువు వల్ల గౌరవం పెరుగుతుందని, భవిష్యత్తులో ఎవరి పైనా ఆధారపడే అవసరం ఉండదని అన్నారు. కనుక జీవితంలో చదువు క్రమశిక్షణ చాలా ముఖ్యం అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తనుగుల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో పాటు మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థినిలు శైలజ, కీర్తి, రాధిక, దేవి శ్రీ, తేజస్విని, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాదంతో దిగ్విజయంగా కొనసాగుతున్న ప్రజా పాలన

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు, అంబులెన్స్‌ల ప్రారంభం

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రజా ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా పాలన నేటికి సంవత్సరం దిగ్విజయంగా పూర్తి చేసుకుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయోత్సవ సంబురాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ప్రజా పాలన విజయోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రంగి, కొనరావుపేట మండలాలకు మంజూరు అయిన అంబులెన్స్‌లను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఇప్పటికే వరంగల్‌లో మహిళల పండగ, మహబూబ్ నగర్‌లో రైతుల పండగ నిర్వహించామని, నేడు పెద్దపల్లిలో యువత కోసం పండగ నిర్వహించబోతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు వేములవాడ, సిరిసిల్ల మున్సిపాలిటీలలో పండగ వాతావరణంలో ర్యాలీ చేపట్టామని, మున్సిపల్ సిబ్బందికి మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వేములవాడ నియోజక వర్గం అభివృద్ధిలో దూసుకు పోతుందని, పట్టణంలో 1000 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని, 76 కోట్ల ద్వారా రాజన్న ఆలయ విస్తరణకు భూమి పూజ నిర్వహించామని, 74 కోట్లతో రోడ్ల వెడల్పు, తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణానికి ఆరు కోట్లు నిర్వాసితులకు ఇచ్చి పనులు ప్రారంభించామని, 3 కోట్లతో గుడి చెరువు, మూలవాగులలో మురికి నీరు కలవకుండా నిర్మాణం చేపట్టడం జరిగిందని, మల్కాపేట ప్యాకేజ్ 9, మర్రిపల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ రిజర్వాయర్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని అన్నారు.

# వేములవాడ వార్త

## సహకార బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- కేడీసీసీ బ్యాంకు మేనేజర్ అజయ్ కుమార్

చందుర్తి డిసెంబర్ 3 ప్రభాతవార్త :



కేడీసీసీ బ్యాంకు సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి కేడీసీసీ బ్యాంకు మేనేజర్ జి, అజయ్ కుమార్ అన్నారు, చందుర్తి బ్యాంక్ ఆధ్వర్యంలో చందుర్తి మండలంలో బండపల్లి గ్రామంలో కేడీసీసీ బ్యాంకు సేవలపై మంగళవారం అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా బ్యాంకు యొక్క సేవలను మేనేజర్ అజయ్ కుమార్ గ్రామ ప్రజలకు వివరించారు, కేడి సీసీ బ్యాంకు వంద సంవత్సరాల క్రితం నెలకొల్పి దేశంలోనే నెంబర్ వన్ బ్యాంకుగా మారిందన్నారు,2023 25 సంవత్సరానికి గాను డిపాజిట్లపై అధిక వడ్డీ ఇస్తుందన్నారు,సాధారణ ప్రజలకు 7.82 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.35 వడ్డిస్తుందన్నారు,, బ్యాంకు పరిధిలో బంగారు ఆభరణాలపై రుణం, వాహనాలు, విద్య, గృహ తదితర వాటికి రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు, బ్యాంకులో లాకర్ సౌకర్యం ఉందని ఖాతాదారులకు హ్యాండ్లింగ్ చార్జీలు లేకుండా సేవలందించడం జరుగుతున్నారు, యూపీఐ,నెఫ్ట్, ఐఎంపిఎస్, ఆర్ టీ జిఎస్ మొబైల్ ద్వారా సేవలందించడం జరుగుతుందన్నారు, గ్రామీణ ప్రాంత ప్రజలు కేడీసీసీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి బాటలో పయనించాలన్నారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మహేష్, సిబ్బంది సందీప్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్. కృష్ణయ్యను కలిసిన బీసీ సంఘం నాయకులు

చందుర్తి డిసెంబర్ 3 ప్రభాతవార్త :



జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్యను హైదరాబాద్ లో బీసీ సంఘం కార్యాలయంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు ప్రధాన కార్యదర్శి. భైరగోని గోపి, అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, కార్యదర్శి సిలువేరి మల్లేశం, ఎడ్ల నరేందర్ , నియోజకవర్గ ఇన్చార్జ్ అరుణ్ తేజ చారి, వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు, దానే తిరుపతి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సంబు ఎలేందర్ తదితరులు ఆర్, కృష్ణయ్యను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో నియోజకవర్గ కమిటీలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు,యువజన విభాగం, మహిళా విభాగం, విద్యార్థి విభాగం. కమిటీలను నియమించాలని కోరారు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో బిసి ఐక్యతను ముందుకు తీసుకువెళ్లాలన్నారు, జిల్లాలో బీసీ కమిటీలను వేగవంతంగా పూర్తి చేస్తున్న జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములును ఆర్ కృష్ణయ్య అభినందించారు,కు త్వరలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటిస్తానని తెలిపారు.

## పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకుల నివాళి

ముత్తారం, డిసెంబర్ 03, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బియ్యాని రాజబాబు తండ్రి బియ్యాని ఎల్లం మంగళవారం మృతి చెందగా పార్థివ దేహాన్ని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, ముత్తారం మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ సందర్శించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎల్లం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్త పరిచారు. వారి వెంట ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, సోషల్ మీడియా మండల ఇన్‌ఛార్జి కోల విజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బూడిద శ్రీనివాస్, ఎర్రం సంతోష్, పందుల భాస్కర్, రేకుంట్ల రాజు, పందుల సదానందం, పందుల మల్లయ్య, గసిగంటి సాగర్, కలవేన కుమార్, కలవేన శంకర్, బియ్యాన్ని రాజేందర్, లక్కం ప్రభాకర్, ఆకోజు అశోక్, తోడేటి శశి కుమార్ తదితరులున్నారు.

## బద్ది పోచమ్మకు బోనమెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని భక్తులు బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో క్యూలైన్లను ఈఓ పర్యవేక్షించారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## ముత్తారంలో 175 మంది రైతులకు రుణ మాఫీ

- మండల వ్యవసాయాధికారి అనూష

ముత్తారం, డిసెంబర్ 03, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం 4వ విడత రైతు రుణ మాఫీలో భాగంగా ముత్తారం మండలంలో 175 మంది రైతులకు రుణ మాఫీ జరిగినట్లు మండల వ్యవసాయాధికారి అనూష తెలిపారు. ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ మండలంలో 175 మంది రైతులకు గాను రూ.1,63,18,172 రూపాయల రుణ మాఫీ అయ్యిందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు మొత్తం 4 విడతల్లో మండలంలోని 2894 మంది రైతులకు 22,75,95,178 రూపాయలు రుణ మాఫీ అయ్యిందని వివరించారు. దీనికి సంబంధించి లిస్ట్‌లను ఆయా గ్రామ పంచాయతీల్లో నోటీసు బోర్డుల్లో అంటించడం జరిగిందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ విజయాలపై సాంస్కృతిక సారథుల అవగాహన

కొనరావుపేట, ప్రభాతవార్త.



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రభుత్వ విజయాలపై తెలంగాణ సాంస్కృతిక సారథుల బృందం కళా యాత్ర పేరిట ప్రజలకు అవగాహన కల్పించింది. 19వ రోజు మంగళవారం కొనరావుపేట మండలంలోని సుద్దాల, బావుసాయిపేట, మామిడిపల్లి గ్రామాల్లో కళా ప్రదర్శన నిర్వహించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారెంటీలపై అవగాహన కల్పించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 56వేల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని, గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఆరోగ్య శ్రీ కార్డ్ పరిమితి 10లక్షలకు పెంచడం, రైతులకు ఏక కాలంలో 2లక్షల రుణ మాఫీ చేయడంపై ప్రజలకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం టీం లీడర్ ఎడమల శ్రీధర్ రెడ్డి, కళాకారులు పొత్తూరి రాజు, శ్రీరాముల రామచంద్రం, గడ్డం శ్రీనివాస్, గడ్డం దేవయ్య, గుగ్గిళ్ల పర్శ రాములు, వంతడుపుల గణేష్, పూదూరు సంజీవ్, అంతడుపుల రూప్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష తదితరులున్నారు.

## నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు సన్మానం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

నూతనంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్గు రాగి నాగరాజు ను వేములవాడ రూరల్ అర్బన్ నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు మంగళవారం సన్మానించారు. మా నాయి బ్రాహ్మణ సోదరునికి డైరెక్టర్‌గా అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెద్దపెల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శి కళ్యాణం లక్ష్మణ్, ఉపాధ్యక్షులు కొత్వాల్ నరసింహులు, గడ్డం తిరుపతి, గడ్డం నరేష్, కోశాధికారి వెలిశాల తిరుపతి, సూత్రం శ్రీనివాస్, ఒరుగంటి శ్రీశైలం, వడ్నాల తిరుపతి, గంగిపల్లి రవి, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# మంథని నియోజకవర్గ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

**- ప్రజా సంఘాల డిమాండ్**

మంథనిరూరల్ ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లా ముఖ్యమంత్రి పర్యటనను ఉద్దేశించి ప్రజాసంఘాల నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోలేదని పెద్దపల్లి జిల్లాకు మొదటిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వస్తున్న సందర్భంగా మంథని నియోజకవర్గ అభివృద్ధి పనులపై ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా మంథని నియోజకవర్గానికి 100 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ను మంజూరు చేయాలని మరియు బీఈడీ మరియు పీజీ కాలేజీని ఏర్పాటు చేయాలని, అలాగే మంథని నియోజక వర్గానికి మెడికల్ కాలేజీని మంజూరు చేయాలని నర్సింగ్, వెటర్నరీ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపెల్లి జిల్లా ఏర్పాటుచేసిన తరుణంలో మంథని నియోజకవర్గంలో ఇక్కడ ఉన్నటువంటి ముఖ్యమైన కార్యాలయాలను తీసుకపోవడం జరిగింది వాటిని వెంటనే తిరిగి మంథని కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మంథని ఆర్టీసీ డిపోలో బస్సుల సంఖ్యను పెంచాలని కోరారు. మంథని నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత అభివృద్ధి కోసం మంథని కేంద్రంగా చిన్న మధ్య తరగతి పరిశ్రమలను తీసుకువచ్చి నిరుద్యోగాన్ని నిర్మూలించాలని కోరారు. మంథని నియోజకవర్గంలో అన్యాక్రాంతమైన చెరువులు కుంటలు కాపాడడం కోసం హైడ్రాను తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్య ,వైద్య, ఉపాధి రంగాల్లో ఐటీ పరంగా అభివృద్ధిలోకి తీసుకురావాలని కోరారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకమైన చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్, కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, వ్యాకస జిల్లా నాయకులు బావు రవి ఉన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబును సన్మానించిన రైతులు

మంథనిరూరల్ ప్రభాతవార్త:

మంథని పట్టణంలో మంత్రి శ్రీధర్ బాబును మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు గుండా రాజు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అన్నదాతలకు ప్రభుత్వం అందిస్తున్న తరుణంలో మంథని ప్రాంత రైతులు మంత్రి శ్రీధర్ బాబును సన్మానించారు. అదే విధంగా రైతులు పండించిన పంటలో మొదటగా భగవంతునికి సమర్పించినట్టుగా మంత్రి శ్రీధర్ బాబుకు వరి పంటను మొదటగా సమర్పించారు. కన్నాల ప్రాజెక్టు పాత కెనాల్ పూడికతీత వలన సాగునీరు అందడం లేదని రైతులు చెప్పగా శ్రీధర్ బాబు స్పందించి పాత కాలువ పూడికతీత పనులు చేయించి సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటా అన్నారు. అలాగే శీల సముద్రం చెరువు కట్టపై రైతులు నడిచేందుకు అనువు గాలేదని, లైశెట్టి రాజు మంత్రి శ్రీధర్ బాబుకు తెలుపగా స్పందించిన మంత్రి రైతులు



నడిచేందుకు అనుకూలంగా సింగరేణి ద్వారా మొరం పనులు చేయించి రైతులు నడిచేందుకు వీలుగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, పోలు శివ, నరేడ్ల కిరణ్, పర్ష వేణి మోహన్, రైతులు నరెడ్ల ఓదెలు తదితర పోచమ్మ వాడకట్టుకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**- రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు**

మంథని ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మంథని పట్టణంలో ఇందిరా శక్తి పథకం కింద మంజూరైన స్టాళ్లను ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపరణ విజయోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ గ్యారెంటీ పథకాల అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంవత్సరంలో కాలంలో అమలు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో కృతజ్ఞతలు పాల్గొనాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యంతో పాటు. 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్ సౌకర్యం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందించడం జరిగింది అన్నారు. ఇందిరమ్మ ఇల్లు అర్హులందరికీ మంజూరు చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా మెప్మా సెక్షన్ వారు నిర్వహించిన బ్యాంకు లింకేజీ 18 సంఘాలకు గాను రూ. 2,40,00000 లు మరియు పి ఏం స్వనిధి 20 మంది రూ.2,30,000 లు లబ్దిదారులకు మంత్రి చేతుల మీదగా చెక్కులను అందజేయడం జరిగింది. అనంతరం మహిళా స్వశక్తి వారు నిర్వహించిన రంగోలి, తెలంగాణా జానపద గేయాలు, ఫుడ్ స్టాల్, చేతి వృత్తుల స్టాల్సను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా



మునిసిపల్ పారిశుద్య కార్మికులకు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమా సురేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ ముసుగుల సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు వద్దాల శ్రీనివాస్ రెండు సురేష్ రెడ్డి నూకల బాన య్య, రామ్ రాజశేఖర్, కౌన్సిలర్స్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మెప్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

మంథనిరూరల్ ప్రభాతవార్త

మంథని మండలంలోని కన్నాల గ్రామానికి చెందిన మాజీ వార్డ్ సభ్యుడు నిరుపేద కుటుంబానికి చెందిన ఆరెల్లి సతీష్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా కన్నాల గ్రామానికి చెందిన అతని స్నేహితులు 21 వేల రూపాయలు సి ఫై కంపెనీ అతని తోటి డ్రైవర్లు కలసి 50 వేల రూపాయలు జమ చేసి మొత్తం 71,000 రూపాయలు సతీష్ కూతురు నిత్యశ్రీ కి మంథని పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసినారు. డిపాజిట్ పత్రాలను పెద్దపల్లి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి, గుడిసె గట్టయ్య, తోకల మల్లేష్ లు మంగళవారం సతీష్ భార్య నందినికి డిపాజిట్ పత్రాలను అందించారు.



# ఉప్పట్ల సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి

మంథని ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ వార్డు సభ్యుడు శ్రీరంభట్ల సతీష్ అనారోగ్యంతో ఇటీవల మరణించాగ మంగళవారం ఆయన సోదరుడు నాయకుడు ఉ ప్పట్ల శ్రీనివాసరావు మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. సతీష్ మృతి పార్టీకి ఆయన కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆయన సంతాపం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్ బాబు వెంట మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి సురేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు శ్రీరంభట్ల సంతోషి శ్రీనివాస్, అజీమ్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంతరావు, పాపా రావు, మాచిడి రాము గౌడ్ తదితరులు ఉన్నారు.



# మంథని వార్త



## రామగిరిలో దివ్యాంగుల దినోత్సవం

రామగిరి, ప్రభాతవార్త:



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రత్నాపూర్ లోని రామగిరి మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం తల్లిదండ్రులకు ఆహహన సదస్సు నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి ఏ. కొమురయ్య పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగుల తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. దివ్యాంగులను పోత్సహించినట్లైతే అనేక రంగాలలో రానించగలుగుతారన్నారు. వారిని నిరుత్సాహపరచకుండా వారిలో ప్రతిభను వెలికితియాలని వివరించారు. ఉన్నత పాఠశాల కల్వచర్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తూము శోభన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వము ద్వారా అందుతున్న టువంటి ఉపకరణాలు చెవి యంత్రాలు బ్యాటరీ సైకిళ్లు తదితర ఉపకరణాలు, అలాగా ప్రభుత్వం ఇచ్చే అలవెన్సుల గురించి వివరించారు. అలాగే దివ్యాంగత్వం అనేది ఒక అవరోధం కాదు దాన్ని అధిగమించవచ్చన్నారు. రత్నాపూర్ యుపిఎస్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బుర్రి శ్యామ్ మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను తల్లిదండ్రులు ప్రేమ, ఆప్యాయలతో చూస్తూ వారిని కూడా అన్నిరంగాలలో ముందుండెలా తీర్చవచ్చునని అన్నారు. తదనంతరము దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహించి, గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.కో ఆర్డినేటర్ ఈ.రజిత, ఐ.ఈ. ఆర్.పి బి.రజిత, సీ.ఆర్.పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్షాపరునికి ఘన స్వాగతం

రామగిరి ప్రభాతవార్త:

అయ్యప్ప మాల ధరించి 48 రోజుల పాటు 1530 కిలోమీటర్లు మహా పాదయాత్ర ద్వారా రామగిరి మండలం నాగేపల్లి నుండి శబరిమల అయ్యప్పను దర్శించుకుని వచ్చిన రత్నాపూర్ గ్రామానికి చెందిన తొట్ల ప్రసాద్ యాదవ్ కు గ్రామస్థులు, రాజకీయ నాయకులు, అయ్యప్ప భక్తులు సోమవారం ఘన స్వాగతం పలికారు. మహా పాదయాత్ర దిగ్విజయంగా ముగించుకొని తిరిగి వచ్చిన సందర్భంగా బేగంపేట ఎక్స్ రోడ్డు వద్ద అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు, గ్రామస్తులు పాల్గొని పూలమాల, శాలువా తో నాగేంద్ర ప్రసాద్ ను సత్కరించారు. మహా పాదయాత్ర ద్వారా ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందే విధంగా ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టినందుకు నాగేంద్రప్రసాద్ యాదవ్ ను పలువురు హర్షించారు. బేగంపేట ఎక్స్ రోడ్ నుండి తన గృహం వరకు అయ్యప్ప డీజే పాటలతో డ్యాన్సులు చేస్తూ, పూలు చల్లుతూ భారీ ఘన స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్ప దీక్ష పరులతో పాటు, దాదాపు 400 మందికి భీక్షా, అల్పాహారంతో ఏర్పాటు చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు, భక్తులు, రాజకీయ నాయకులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

గృహవసరాలకు, రైతుల ప్రయోజనాల కొరకు, నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఎన్ని కోట్ల రూపాయలు అయినా ఖర్చు చేయడానికి విద్యుత్ శాఖ సిద్ధంగా ఉందని జగిత్యాల జిల్లా ఎస్ఈ శాలీయా నాయక్ పేర్కొన్నారు. మెట్ పల్లి మండలం లోని మెట్లచిట్టాపూర్ సబ్ స్టేషన్ లో రూ.68 లక్షలతో నెలకొల్పిన అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఈ శాలియా నాయక్ మాట్లాడుతూ.. మెట్లచిట్టాపూర్ సబ్ స్టేషన్లో ఓవర్ లోడు తో రైతులకు అంతరాయాలు కలుగుతున్న దృష్ట్యా, అంచనాలు రూపొందించి పంపిన వెంటనే మంజూరు ఇచ్చిన ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పవర్ ట్రాన్స్ఫార్మర్ వల్ల మెట్లచిట్టాపూర్, విట్టంపేట్, రంగారావుపేట్, కేసీఆర్ తండా, ఏఎస్ఆర్ తండా గ్రామాలకు చెందిన సుమారు 2800 మంది రైతులు, వినియోగదారులకు లబ్ధి చేకూరుతుందని తెలిపారు. డీఈలు గంగారాం, రవీందర్, ఏడీఈ లు మనోహర్, రాజు, అనిల్ కుమార్, ఏఈలు అజయ్, అమరేందర్, రవి, ప్రదీప్, సబ్ ఇంజినీర్లు మహేందర్, నాయకులు శేఖర్ రెడ్డి, రాజారెడ్డి, ప్రకాష్ రెడ్డి , రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి సహకరించడం లేదు

## - కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:



కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయలేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వ కుంట్ల సంజయ్ అన్నారు. మెటుపల్లి మున్సిపల్ పరిధిలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) నూతన భవనాన్ని కోరుట్ల ఎమ్మెల్యే డా.సంజయ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెట్‌పల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రూ. 50 లక్షలతో నిర్మించిన మెప్మా భవనాన్ని ప్రారంభించామని, నేను ఎమ్మెల్యే గా గెలిచి నేటితో సంవత్సరం అవుతున్నా.. అభివృద్ధి పనులకు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం సహకరించడం లేదని,కనీసం గత బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులుచెల్లింపు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం కోరుట్ల నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా అభివృద్ధికి సహకరించట్లేదని, బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీల సహకారంతో నియోజకవర్గంలో ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నానని తెలిపారు.రానున్న అసెంబ్లీ సమావేశాలలో కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులు విడుదల కోసం, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు పూర్తి చేయాలని అసెంబ్లీలో గట్టిగా కొట్లాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ చైర్మన్ రణవేణి సుజాత సత్యనారాయణ,కమిషన్ మోహన్,డీఈ నాగేశ్వర్, కౌన్సిలర్లు ఒజ్జెల బుచ్చిరెడ్డి, కిశోర్,మెప్మా టీఎంసీ సోమిడి శివ, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కమిషనర్‌పై సమాఖ్య అధ్యక్షురాలి ఆగ్రహం

పట్టణంలో నూతనంగా నిర్మించిన మెప్మాభవన ప్రారంభోత్సవం సమాచారం పట్టణ సమైక్య నిర్వాహకుల కు తెలుపలేదని సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి కమిషనర్ మోహన్ పై ఆగ్రహం వ్యక్తంచేశారు.కాగా ఇట్టి భవన ప్రారంభానికి మంత్రి కి ఆహ్వానం పంపినట్లు తెలిసింది.

# జాతీయ బిసి సంఘం మండల అధ్యక్షులుగా ఎగుర్ల కర్ణాకర్

తంగళ్ళపల్లి,డిసెంబర్ 3,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పరుశురాం ఆధ్వర్యంలో తంగళ్ళపల్లి మండల జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షులుగా ఎగుర్ల కర్ణాకర్ ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ సంఘం బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు.బీసీల సమస్యలపై కొట్లాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్,అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్,వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ అరుణ్ తేజ చారి,వేములవాడ రూరల్ మండలం అధ్యక్షులు దానే తిరుపతి,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

ఓదెల ప్రభాతవార్త.



అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఓదెల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వి పద్మ అధ్యక్షతన దివ్యాంగుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సును నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎర్ర రమేష్ పాల్గొని ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగులను ప్రోత్సహించినట్లయితే అనేక రంగాలలో రాణిస్తారని దివ్యాంగులలో ఉన్న ప్రతిభను కించపరచకుండా వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని సూచించారు. ప్రభుత్వం నుండి అందుతున్న ఉపకరణాలు చెవి మిషన్స్,బ్యాటరీ సైకిల్స్,వీల్ చైర్స్ తదితర ఉపకరణాలు వినియోగించుకోవాలని తెలిపారు. అదేవిధంగా పద్మ మాట్లాడుతూ దివ్యాంగులలో 40 కంటే ఎక్కువ వైకల్యం కలిగిన వారికి ప్రభుత్వం నుండి సదుపాయాలు అందుతాయని అలాగే భవిత సెంటర్ నుండి పొందే అన్ని విద్యా సదుపాయాలను వినియోగించుకోవాలని తల్లిదండ్రులకు తెలియజేశారు అనంతరం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఉపాధ్యాయులు నాగరాజు, రమేష్,రవి మరియు భవిత సెంటర్ గాయత్రి, వెంకటేష్, కుమార్ మరియు రజిత తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్రం

## -శ్రీకాంతాచారి కి కొవ్వొత్తులతో ఘన నివాళి

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం కొలనూర్ లో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి 15వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ కోవత్తులతో ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన త్యాగధనులు ఎందరో అని మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతచారి మరణం యావత్ దేశాన్ని ఆలోచింపజేసింది అని అన్నారు తెలంగాణ ఉద్యమం అనగానే మొదట గుర్తుకొచ్చేది అమరుల త్యాగం అని ప్రపంచ చరిత్రలో ఎక్కడా జరుగని విధంగా తెలంగాణ రాష్ట్ర విముక్తి కోసం , ఆత్మగౌరవం కోసం చేసిన పోరాటం చేసిన చరిత్ర ఈ తెలంగాణ గడ్డది అని అన్నారు గసామా డిల్లి శంకర్ , బింగి రాజు , కందుల సదాశివ్ , సామ రాజేందర్ , కొమురయ్య , బండారి చం ద్రయ్య , కందుల అశోక్ పటేల్ , మేరా శంకరయ్య , కరక మోహన్ రెడ్డి , మధ్యల సంజీవ్ , కర్ర శ్రీనివాస్ రెడ్డి , మారం రమేష్ , సునీల్ తదితరులు పాల్గొన్నారు.



# కాశోజు శ్రీకాంతాచారి కి ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



మలిదశ ఉద్యమకారుడు కాసోజు శ్రీకాంతచారి 15 వర్ధంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గొల్లపల్లి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కాసోజు శ్రీకాంతచారికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు భలభక్తుల కిషన్ మాట్లాడుతూ జయంతి, వర్ధంతిలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన శ్రీకాంత్ చారి త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు శ్రీ కోటి భూమయ్య చారి,ఎదులాపురం లక్ష్మణ,దేవరకొండ శ్యాంసుందర్, శంకరయ్య, పోలుకల రాజ గణేష్,ఎదులాపురం భాస్కరాచారి,శ్రీ కోటి నీలకంఠం, తాడూరి సత్యనారాయణ, శ్రీ కోటి రఘుపతి, ముసుకు లింగారెడ్డి, రేవెల్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో సాంస్కృతిక కళాకారుల ప్రదర్శనలు

ధర్మపురి ప్రభాతవార్త:



ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కళాయాత్రలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక కళాబృందం సభ్యులు మండలంలోని తిమ్మాపూర్ , రాజారం, దొంతపూర్ గ్రామాల్లో మంగళవారం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి పాటల రూపంలో వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మహిపాల్, పలగిరి రాజేందర్, పంచిరి ప్రవీణ్, అశోక్, సురేష్ నాయక్, రాజేశ్వరి, రమ్య తదితరులు పాల్గొన్నారు

# వైద్య ఖర్చులకే ఆర్థిక సహాయం


పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని దేవి కొండ గ్రామానికి చెందిన గోపులాపురం గోపాల్ కు వైద్య ఖర్చులకోసం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రూ.11 వేలు తన కార్యకర్తల ద్వారా మంగళవారం ఆర్థిక సహాయం అందించారు. గత కొన్ని రోజుల క్రితం బైక్ యాక్సిడెంట్ లో తలకు తీవ్ర గాయాలు కావడంతో శాస్త్ర చికిత్స చేసుకొని ఇంటికి తిరిగి రాగ ఆరోగ్యం పూర్తిగా గోపాల్ కు నయం కాక మళ్లీ చికిత్స అవసరం ఉందని వైద్యులు చెప్పడంతో స్థానిక నాయకులు ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా అందుబాటులో లేకున్నా వెంటనే స్పందించి మండల కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆర్థిక సహాయాన్ని గోపాల్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్, ఉపాధ్యక్షులు సంధి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గోగూరి సతీష్ రెడ్డి, చాట్ల విజయభాస్కర్, నాయకులు కడారి తిరుపతి, పూసాల తిరుపతి, చెట్ల కిషన్, కొత్త శ్రీనివాస్, శ్యామ్ సుందర్ రెడ్డి, ఐలేని వంశీధర్ రావు, తడగొండ లక్ష్మణ్, లైసెట్టి శంకరయ్య, తిరుపతి, కృష్ణ ప్రభాకర్, తాడూరి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ

ప్రభాతవార్త, పెగడపల్లి:



మండలంలోని అయితపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి కరీంనగర్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు స్పోర్ట్ డ్రెస్సులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాదాడి సులోచన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా విద్యాభివృద్ధిలో పాలుపంచుకోవాలని, బాలాజీ అన్నపూర్ణ సేవా సమితి సభ్యులను అభినందించారు. సేవా సమితి అధ్యక్షులు రాచ మల్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పల్లెర్ల శ్రీనివాస్, కోశాధికారి తోడుపునూరి వేణుగోపాల్, ఈసీ మెంబర్ మోటూరి ఆంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జై.సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు సాయి రెడ్డి, శ్రీనివాస్, మయూరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేజిబివిలో ఖాళీలకు దరఖాస్తులు చేసుకోవాలి

గొల్లపల్లి ,ప్రభాతవార్త :

గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్న ప్రధాన వంట మనిషి, ఇద్దరు సహాయకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ పద్మ తెలిపారు. గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన వారై ఉండాలని ప్రధాన వంట మనిషి పదవ తరగతి, సహాయకులు ఏడవ తరగతి పాసై 18 నుండి 45 సంవత్సరాల వయసు కలిగి వంట చేయడంలో అనుభవం ఉన్నవారు ఈనెల ఆరవ తేదీ లోపు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సంబంధిత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు

# కాంగ్రెస్ ఏడాది పాలనలో అద్భుత విజయాలు సాధించాం

## ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతాం
## అభివృద్ధి పనులకు సీఎంచే శంకుస్థాపన
## ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి ప్రభాతవా

నేడు పెద్దపెల్లిలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆవరణలో యువశక్తి యువవికాసం విజయోత్సవ సభ కు వస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో పాటు క్యాబినెట్ మంత్రులంతా వస్తున్న సందర్భంగా సభను విజయవంతం చేయాలని ఐటి శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు . పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణా రావు , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , మక్కాక్ సింగ్ రాజు ఠాకూర్ తో కలిసి పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపనలు చేయనున్నట్లు పేర్కొన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేస్తారని తెలిపారు. ప్రాజెక్టు సర్వే కోసం నిధులు కేటాయింపు చేస్తారని వివరించారు. పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు ప్రకటన కూడా చేయనున్నారని, పెద్దపల్లి, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, జిల్లా కేంద్రంలో రూ. 5 కోట్లతో స్వశక్తి మహిళా ప్రాంగణం భవన నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో రూ. 60 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్ల నిర్మాణ పనులకు, మంథనిలో ఆర్అండ్‌బీ పెండింగ్ రోడ్ల పూర్తికి శంకుస్థాపనలు చేస్తారన్నారు. రూ. 10 కోట్లతో అంతర్గాంలో, మంథని గంగపురిలో, పోతారం గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లిలో బండ్లవాగు లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని, రామగుండం మున్సిపాలిటీల పరిధిలో రూ. 51 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను సీఎం ప్రారంభించనున్నట్లు వివరించారు. ఓదెల మండలం రూపునారాయణపేట వద్ద మానేరు నదిపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ. 80 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారని, కాల్వశ్రీరాంపూర్ నుంచి మొట్లపల్లి రూ. 25 కోట్లతో, పీడబ్ల్యు రోడ్ నుంచి ఎల్లంపల్లి వరకు రూ. 7 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేస్తారన్నారు. రూ. 6కోట్లతో గర్రెపల్లి నుంచి ఎలిగేడు వరకు రహదారి విస్తరణ, రూ. 5కోట్లతో హుస్సేన్ మియా వాగుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి, రూ. 12 కోట్లతో సుగ్లాంపల్లి నుంచి ధూళికట్ట వరకు రహదారి విస్తరణ పనులకు సీఎం శంకుస్థాపన చెస్తారని మంత్రి తెలిపారు. రామగుండంలో రూ. 60 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు, మంథనిలో బ్రిడ్జి, రోడ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేస్తారని మంత్రి పేర్కొన్నారు. మంథని ప్రభుత్వ ఆస్పత్రిని వంద పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తూ పనులకు శంకుస్థాపన చేస్తారని, గుంజపడుగులో 30 పడకల ఆస్పత్రి నిర్మాణం, పెద్దపల్లి 50 పడకల ఆస్పత్రిని 150 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులను సీఎం ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. పెద్దపల్లి రూరల్, మహిళా, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లతోపాటు ఎలిగేడులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు పై ప్రకటన చేస్తారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణానికి అన్ని హంగులతో పనులు నిర్వహించేలా శంకుస్థాపన చేయడంతోపాటు ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ రోడ్ల నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. రూ. 23వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. జిల్లాలో 60,619 రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. సీఎం సభలో 500 మందికి సింగరేణి ఉద్యోగాల నియామకాలు, గ్రూప్ 4, ఇతర ఉద్యోగాలు దాదాపు 8500 మందికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందించనున్నట్లు మంత్రి తెలిపారు. సీఎం సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు, యువత, మహిళలు, అన్ని వర్గాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మంత్రి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కార్పోరేషన్ల చైర్మన్లు జనక్ ప్రసాద్, ప్రకాశ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాశ్‌రావు, నాయకులు ఊట్ల వరప్రసాద్, బుషనవేని సురేశ్ గౌడ్, బండారి రామ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, మస్రత్, సర్వర్ పాషా, ముడుసు సాంబరెడ్డి, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్స్ ఏర్పాటు

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు**

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

పెద్దపల్లి జిల్లా క్రైం, ప్రభాతవార్త.

నేడు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలందరూ సహకరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. నేడు ఉదయం 10గంటల నుంచి ముఖ్యమంత్రి పర్యటన ముగింపు వరకు ప్రజలు, ఇతర ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు చూసుకోవాలని తెలిపారు. రామగుండం నుంచి కరీంనగర్ వైపు ధర్మారం ఎక్స్ రోడ్డు ద్వారా కుక్కలగూడూర్, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్లాలని, మంథని వైపు నుంచి కరీంనగర్ వెళ్లే భారీ వాహనాలు అప్పన్నపేట, ధర్మారం ఎక్స్ రోడ్డు ద్వారా కుక్కలగూడూర్, రాజారాంపల్లి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్లాలని సూచించారు. మంథని వైపు నుంచి కరీంనగర్ వైపు వెళ్ళ 4 వీలర్స్ అప్పన్నపేట నుంచి ఎడమ వైపు తీసుకొని బొంపల్లి, దొంగతుర్తి, ధర్మారం, చొప్పదండి ద్వారా కరీంనగర్ వైపు వెళ్లాలని తెలిపారు. కరీంనగర్ నుంచి రామగుండం, మంథని వైపు వెళ్లే భారీ వాహనాలు ముగ్దుంపూర్ ఎక్స రోడ్డు నుంచి కరీంనగర్, లక్సెటిపేట రోడ్ ద్వారా చొప్పదండి, ధర్మారం, రాజారాంపల్లి వద్ద కుడివైపు తీసుకొని కుక్కలగూడూర్, ధర్మారం ఎక్స్ రోడ్డు ద్వారా రాజీవ్ రహదారి (కరీంనగర్-రామగుండం)కు చేరుకొని రామగుండం, మంథని వైపు వెళ్లాలని, కరీంనగర్ నుంచి పెద్దపల్లి, రామగుండం వైపు వచ్చే ఫోర్ వీలర్స్ సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ ఎక్స్ రోడ్డు నుంచి నారాయణపూర్, కొదురుపాక, నిమ్మనపల్లి, పెద్దపల్లి సాగర్ రోడ్డు, జూనియర్ కాలేజ్ రోడ్డు (ఎంబి గార్డెన్ రోడు), అయ్యప్ప జంక్షన్ ద్వారా రామగుండం, మంథని వైపు వెళ్లాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా కార్యక్రమాలు చేసిన వారిపైచట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలు శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పోలీసులతో సహకరించాలని సిపి కోరారు.

# పదవి విరమణ పొందిన హోంగార్డు

కరీంనగర్ క్రైమ్,ప్రభాత వార్త:

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని హుజురాబాద్ ట్రాఫిక్ విభాగంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఆర్. రాజయ్య దాదాపు 30 సంవత్సరాలు పోలీస్ శాఖలో సేవలందించి మంగళవారం పదవి విరమణ పొందారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి, చేతుల మీదుగా పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. పూలమాల వేసి, శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (హోంగార్డ్స్) మోడెం సురేష్, హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేయాలి

పెద్దపల్లి జిల్లా క్రైం, ప్రభాతవార్త.

నేడు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులకు మల్టీజోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి సబ్ స్టేషన్ వద్ద బహిరంగ సభ స్థలం వద్ద భద్రతా ఏర్పాట్లను మంగళవారం మల్టీజోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించారు. ముందుగా రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ మల్టీజోన్ 1 ఐజి చంద్రశేకర్ రెడ్డికి పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా వారు సభా ప్రాంగణంలో భద్రతా ఏర్పాట్లు, వేదిక నిర్వహణ, విఐపి ప్రాంతాల సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించారు. విఐపిల కోసం ప్రత్యేక ప్రవేశ ద్వారాలు, ఇతర ఏర్పాట్లపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రధాన రహదారులు, వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక ప్రాంతాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన, రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్, మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, మంచిర్యాల డిసిపి భాస్కర్, కొమురం భీమ్ ఆసిఫాబాద్ ఎస్పీ శ్రీనివాస్, ఎసిపిలు పాల్గొన్నారు.





## కేకేను విమర్శించే స్థాయి మీది కాదు

**-యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రాజు**

తంగళ్ళపల్లి, డిసెంబర్ 3, ప్రభాత వార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు అని అన్నారు. కేకే మహేందర్ రెడ్డి గురించి మాట్లాడే బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులకు అరెస్టుల భయం పట్టుకుందన్నారు. అధికారం అడ్డం పెట్టుకొని కోట్లు సంపాదించారని తెలిపారు. కేకే అరెస్టులు చేపిస్తుండు అనడం విడ్డూరమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేకే మహేందర్ రెడ్డి ల గురించి అవాకులు, చెవాకుల పేలితే ఊరుకునేది లేదన్నారు. రానున్న స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గెలిచి చూపించండి అని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏగుర్ల ప్రశాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆరేపల్లి బాలు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు తరుణ్, మణి కుమార్, గోగు తిరుపతి యాదవ్, చిట్యాల భాను, బాలు, నాగరాజు, బండి యోగి, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు

## 6 నుంచి 7 వరకు జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఈ నెల 6 వ తేది నుంచి 7వ తేది వరకు జిల్లా స్థాయి సైన్స్, ఎగ్జిబిషన్ నిర్వ హించనున్నట్లు జిల్లా విద్యాధికారి కె రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర విద్యా పరి శోధన, శిక్షణ మండలి ఆదేశానుసారం జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన మరియు ఇన్స్పైర్ అవార్డ్స్ జగిత్యాల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్)పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలి పారు. జిల్లాకు 202324కు సంబంధించి 65 మంది విద్యార్థులకు ఇన్స్పైర్ అవార్డ్ ఎంపిక కాబడి డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, న్యూఢిల్లీ వారు ఎంపికచేసిన 65 మంది విద్యార్థుల సైన్స్ ఎక్సిబిట్ ల ప్రదర్శన ఉంటుందని తెలిపారు. దీనితోపాటు జిల్లాస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన కోసం అన్ని యాజమాన్య పాఠశాల లు వారి విద్యార్థుల వినూత్న ఆలోచనలు 6,7,8వ తరగతుల విద్యార్థులు జూనియర్ విభాగంలో, 9, 10వ తర గతుల విద్యార్థులు సీనియర్ విభాగంలో వివిధ ఉప అంశాల్లో గూగుల్ ఫారం లో సమర్పించినవారు తమ ఎక్సిబిట్స్ తో పాల్గొనున్నట్లు తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శన సందర్శించే విద్యార్థులు మొదటిరోజు మధ్యాహ్నం కోరుట్ల, మెట్పల్లి భీమారం, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, మేడిపల్లి, మల్లాపూర్, వెల్గటూర్ ఎండపల్లి ,కొడిమ్యాల మండలాలు రెండవరోజు ఉదయం బీర్పూర్, బుగ్గారం ధర్మపురి, గొల్లపల్లి, జగిత్యాల అర్బన్ మరియు రూరల్ , మల్యాల్, రాయికల్, సారంగాపూర్, పెగడపల్లి మండలాల విద్యార్థులు ప్రదర్శనను సందేశించవచ్చని జిల్లా విద్యాధికారి శ్రీ కె రాము తెలిపారు, ఇతర వివ రాల కోసం జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ ను సంప్రదించాలాన్నారు .

## అంగవైకల్యం జయించి ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి

**-ఎంఈఓ వెంకటేశ్వర్లు**

బుగ్గారం ప్రభుత వార్త 3 డిసెంబర్:

అంగవైకల్యం ఉందని అధైర్య పడకుండా దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు నడవాలని మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు సూచించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఐ ఈ ఆర్ పి సమత ఆధ్వర్యంలో వివిధ రకాల ఆటలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ అంగవైకల్యాన్ని జయించి ఎన్నో అద్భుత విజయాలు సాధించిన వారిని స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాల అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం జడ్పిహెచ్ఎస్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సీ ఆర్ పి పురుషోత్తం, ఎం ఐ ఎస్ రాజేష్, సిసిఓ హరిత, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం సుల్తానాబాద్ లో దివ్యాంగుల పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యాధికారి రాజయ్య చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యా యులు రత్నాకర్ రెడ్డి ఐ.ఈ.ఆర్.పి కరుణాశ్రీ , సత్తయ్య పిఆర్పీలు పాల్గొన్నారు

## థాయిలాండ్ లో తప్పిపోయి ఇద్దరు తెలంగాణ వాసులు

**- భర్తల ఆచూకీ కోసం భార్యల వినతి**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఒక ఏజెంటుకు రూ.2 లక్షల చొప్పున చెల్లించి విజిట్ వీసాపై ఉద్యోగం కోసం థాయిలాండ్ కు వెళ్లిన ఇద్దరు తెలంగాణ వాసులు అక్కడ తప్పిపోయిన సంఘటన పై మంగళవారం హైదరాబాద్ లోని ప్రవాసి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ జిల్లా మెట్పల్లి కి చెందిన శనిగరపు అరవింద్, జగిత్యాల జిల్లా ఆత్మకూరు కు చెందిన కొండ సాగర్ నవంబర్ 11న ముంబయి నుంచి బ్యాంకాక్ కు వెళ్లారని 21 నుంచి అందుబాటులో లేకుండా పోయారని అరవింద్ భార్య జల, సాగర్ భార్య కాశమ్మ వారివెంట కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు డా. బిఎం వినోద్ కుమార్, మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావు ఉన్నారు. థాయిలాండ్ లో తప్పిపోయిన ఇద్దరి ఆచూకీ తెలుసుకోవాలని, ఏజెంట్ పై పోలీసు కేసు నమోదు చేయాలని వారు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.


## తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు ఓరుగంటి భార్గవ్ రామ్

బుగ్గారం ప్రభాతవార్త 3 డిసెంబర్ :

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో క్రియాశీల సభ్యత్వాలు 2029లో ధర్మపురి నియోజకవర్గంలో టిడిపి ఎమ్మెల్యేను గెలిపించుకోవడమే దెయముగా పార్టీ శ్రేణులు ఇప్పటినుండి అలాగే తెలుగుదేశం పార్టీ అంటేనే, ఎ్స్.సీ,ఎ్స్.టీ,మైనారిటీ వర్గాల కోసం పుట్టినది తెలుగుదేశం పార్టీ ఈనాడు తెలంగాణలో అభివృద్ధి జరిగిందంటే కేవలం టిడిపి పార్టీతోనే గ్రామీణ ప్రాంతాలలో విద్య వైద్యము గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించింది గిదిశ నందమూరి తారకరామారావు పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అత్యధిక మెజారిటీతో అధికారం చేపట్టి విప్లవత్మమైన మార్పులకు శ్రీకారం చుట్టినాడు గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలను అణిచివేతలకు గురిచేస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థను ఉక్కుడివేళ్లతో తొలిగించి పేద ప్రజలకు స్వేచ్ఛ స్వతంత్రము కల్పించిన పార్టీ తెలుగుదేశం. నారా చంద్రబాబు నాయుడు. ముఖ్యమంత్రిగాఉన్న సందర్భంలోజిల్లాకు ఇంజనీరింగ్ కాలేజీ మెడికల్ కాలేజ్లు మంజూరు చేయించి పేద ప్రజలకు విద్యా అవకాశాలు కల్పించి ఉద్యోగాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సాఫ్ట్వేర్ ఉద్యోగాలను లక్షలాది మందిని తయారుచేసి ప్రపంచానికి అందించిన మహా నాయకుడు చంద్రబాబు నాయుడు గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీరు సాగునీరు వ్యవసాయాలకు అందించిన నేత సిబిఎల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఊరగంటి భార్గవ్ రావ్, సాన స్వామి, బుగ్గారం టిడిపి పెద్దన వేణి రాగన్న యాదవ్, నక్క పెద్దిరాజు, వరమాన చిలుకన్న, కుతూరు పోచమల్లు, ముత్తినేని పోషన, పెద్దనవేని పద్మ, పరిమళ రాజవ్వ. తదితరులు పాల్గొన్నారు.

## శబరికి బయలుదేరిన అయ్యప్ప స్వాములు

ప్రభాతవార్త, కాల్వ శ్రీరాంపూర్:



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామపంచాయతీ పరిది ఊ షన్న పల్లి గ్రామంలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప స్వాములు గత 41 రోజులు గా దీక్షను పట్టించి మంగళవారం శబరి యాత్ర కు బయలుదేరారు సుల్తానాబాద్ కు చెందిన మురళి గురుస్వామి ఇరుముడులు కట్టగా అనుములు చంద్రయ్య గోన సంజీవులు గురు స్వాములు ఆధ్వర్యంలో ధర్మశాస్త్ర నీవే దిక్కు అంటూ నినాదాలు చేస్తూ శబరి యాత్రకు బయలుదేరారు ఈ కార్యక్రమంలో గురు స్వాములతో పాటు మరి కొంతమంది స్వాములు పాల్గొన్నారు .

## ఉపాధ్యాయ పోస్టు కు దరఖాస్తుల ఆహ్వానం

చందుర్తి డిసెంబర్ 3 ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో ఖాళీగా ఉన్న భౌతిక శాస్త్ర అతిథి ఉపాధ్యయరాలు పోస్ట్ కు దరఖాస్తుల ఆహ్వాని స్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారిని కల్పన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు, అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు . ప్రస్తుత విద్యా సంవత్సరం (2024 2025) సంవత్సరంకు గాను అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు తేదీ 04/12/2024 నుండి 06/12/2024 శుక్రవారం సాయంత్రం 4 గం++లలోపు దరఖాస్తు ఫారములు, సంబందిత విద్యార్హతల జీరాక్స్ కాఫీలను కేజీబీవీ చందుర్తి పాఠశాలలో సమర్పించాలని ఆమె కోరారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు జవ్వాజి శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్య మ అమరవీరుడు శ్రీకాంత్ చారి 15 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి నమపల్లి రెడ్డి హాజరై శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం జవ్వాజి శంకర్ మాట్లాడుతూ 2009 నవంబర్ 29 న హైదరాబాద్ లోని ఎల్బీనగర్ చౌరస్తాలో అందరూ చూస్తుండగానే తన శరీరంపై పెట్రోల్ పోసుకొని నిప్పు అంటించుకొని 5 రోజుల తరువాత యశోద ఆసు పత్రిలో డిసెంబర్ 3 తారీకు నాడు మృతి చెందాడు మలిదశ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి అమరుడు శ్రీకాంత్ చారి అని తన అమరత్వంతో యావత్ తెలంగాణ లో రాష్ట్ర సదనకై ముందడుగువేశనడు అని కొనియాడారు 1200మంది ఆత్మబలిదానాలు చేసుకున్న తెలంగాణ రాష్ట్రం లో ఉద్యమకారుల కు గుర్తింపు ఏదీ అని ప్రశ్నించారు త్యాగాలు అమరులవి బోగలు అనుభవించి రాష్ట్ర లో గత 10 సంవత్సరం రాలు ఉద్యమకారుల ను పట్టించుకో కపోవడం బాధకారమని. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అయిన ఉద్యమకారుల కు గుర్తింపు ఇవ్వాలని, వచ్చే సంవత్సరం నుండి శ్రీకాంత్ చారి వర్ధంతి, జయంతి, వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జనగాం రాజిరెడ్డి రాగుల రాజు నియోజక వర్గ కన్వీనర్ కొండ్రా ప్రేమ్ కుమార్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భారతపు లింగారెడ్డి కోశాధికారి అరుముల్లా ఉమేందార్ ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్ కళాకారుల ప్రధాన కార్యదర్శి మాల్యాల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

## చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో భవనంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 15 లక్షల 26 వేల రూపాయల విలువ గల 61 చెక్కులను అందజేశారు. వర్షకొండ గ్రామంలో బీర్ష నిర్మాణం పనులకు రాజ్యసభ సభ్యుడు కె ఆర్ సురేష్ రెడ్డి నిధులనచి మంజూరి అయిన 3 లక్షల రూపాయలతో నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, డబ్బా మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, కంఠం రమేష్, నేమూరి సత్యనారాయణ, జాజాల జగన్ రావు, సంఘం సాగర్, దొంతుల తుకారాం, దుద్దుల మైపాల్, కోటి అరుణ్, వ్యవసాయ అధికారి ఆకు రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు మండల చిరకాల కోరిక పోలీస్ స్టేషన్ మంజూరు

**-మాట ఇచ్చి నిలబెట్టుకున్న విజ్జన్న**

ప్రభాతవార్త ఎలిగేడు :

2001లో ఎలిగేడు 57వ మండలంగా ఏర్పడ్డాక అప్పటి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవనే ఆలోచనతో మండల కేంద్రాల్లోనే అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఏర్పాటు చేసింది శాంతి భద్రతల దృష్ట్యా మండలానికి ఒక పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ఆదేశాలున్న గత ప్రభుత్వాలు శ్రద్ధ చూపకపోవడంతో మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు కాలేదు 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచిన చింతకుంట విజయ రమణారావు నేను గెలిస్తే ఎలిగేడుకు పోలీస్ స్టేషన్ మంజూరు చేపిస్తానని హామీని నిలబెట్టుకొని 23 సంవత్సరాల ఎలిగేడు మండల ప్రజల చిరకాల కోరిక నెరవేర్చాడు పెద్దపెల్లి ఎమ్మెల్యేగా విజ్జన్న గెలవడం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత దగ్గర వ్యక్తి కావడంతో మండల ప్రజలకు పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉండేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ మహిళా పోలీస్ స్టేషన్ తో పాటు జీవో నెంబర్ 88 ద్వారా ఎలిగేడు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ రవి గుప్త ఉత్తర్వులు జారీ చేశాడు ఎలిగేడు మండల చిరకాల కోరిక నెరవేరడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు కృషి చేసిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కృతజ్ఞతలు తెలిపారు

